# జిల్లాకు మెడికల్ కాలేజీ వరం



మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు 16లో..

వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 14, నవంబర్, 2022 16 పేజీలు

ములుగులో గిరిజన యూనివర్శిటీ ఏర్పాటుపై

# నిర్లక్ష్యమెందుకు ?




2 లో..

- తరగతులు ప్రారంభానికి చర్యలు చేపట్టాలి
- ఆరేళ్లుగా యూనివర్సిటీ ఏర్పాటులో జాప్యం
- గిరిజన ప్రాంతాలపై సవతి తల్లి ప్రేమను విడనాడాలి

ములుగు, ప్రభాతవార్త :
ఆంధ్రప్రదేశ్ విభజన ఒప్పందంలో భాగంగా రాష్ట్రానికి మంజూరీ చేసిన గిరిజన యూనివర్సిటీ ములుగు పట్టణంలో ప్రారంభానికి నోచుకోవడం లేదు. ఇదిగో ఇప్పుడు అప్పుడు అంటూ కాలయాపన చేస్తుండటంతో ఈ ప్రాంత గిరిజనులు అయోమయానికి గురవుతున్నారు. గిరిజన యూనివర్సివటీకి స్థలం ఏర్పాటు చేయాలని 2016 జూన్ 30 వ తేదీన కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. ములుగు రెవెన్యూ శాఖ ములుగు, బండారుపల్లి గ్రామాల మధ్య భూమిని అప్పగిస్తామని రాష్ట్ర ప్రభత్వం కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందించింది. 2017 ఫిబ్రవరి 13వ తేదీన కేంద్రం నుంచి వచ్చిన ఎంహెచ్‌ఆర్డీ కమిటీకి అప్పటి కలెక్టర్ ఆధ్వర్యంలో స్థలాన్ని చూపారు.

గడపగడపకు

# టాబ్లెట్స్

2 లో..

- ఉచితంగా బీపీ,షుగర్ కిట్‌ల పంపిణీ
- దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు అండగా ప్రభుత్వం
- ప్రతి నెల ఇంటింటికి రూ.2 వేల విలువగల మందుల అందజేత
- వృద్ధాప్యంలో ఇబ్బంది లేకుండా దగ్గరకే మందులు






ప్రభాతవార్తప్రతినిధి- వరంగల్:
ఆరోగ్య వంతమైనా తెలంగాణను నిర్మించేందుకు సర్కారు ఆ దిశగా అడుగులు వేస్తుంది. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు అండగా నిలుస్తూ, ప్రతి నెల ఉచితంగా మందులను గడపగడపకు పంపిణీ చేస్తుంది. బీపీ,షుగర్ వ్యాధిలతో బాధపడుతున్న వారిని ఇప్పటికే గుర్తించి, వారికి ఉచితంగానే రక్తపరీక్షలు సైతం నిర్వహించి, కావాల్సిన మందులను అందజేస్తుంది. వృద్ధాప్యంలో బీపీ,షుగర్ వ్యాధిలతో అవస్థలు పడుతున్న వారి వద్దకే రూ.2 వేల విలువగల మందుల కిట్‌లను అందజేస్తుంది.

# అసైన్డ్ భూములపై రియల్టర్ల కన్ను



16లో..

- రాత్రికి రాత్రే మొరం పోసి చదును చేసి
- అమ్మకానికి రంగం సిద్ధం

ప్రభాతవార్తప్రతినిధి- వరంగల్:
నిరుపేద ప్రజల కోసం కేటాయించిన భూమిని కొంత మంది రియల్టర్లు పాగా వేసి లక్షలాది రూపాయలు దండుకునేందుకు రంగం సిద్ధం అవుతున్న సంఘటన మండలంలోని నెక్కొండ గ్రామ శివారులో ఆలస్యంగా వెలుగుచూస్తుంది.

# ఏయ్ ఏం మాట్లాడుతున్నావ్..!

8 లో..

ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌పై ఎమ్మెల్యే ముత్తిరెడ్డి ఆగ్రహం



ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :
ఏయ్ ఏం మాట్లాడుతున్నావ్ అంటూ జనగామ ఫారెస్ట్‌రేంజ్ ఆఫీసర్‌పై స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. బచ్చన్నపేట మండలంలోని చిన్నరాంచర్ల గ్రామంలో ఆదివారం రూ.25లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ

# ములుగులో గిరిజన యూనివర్శిటీ ఏర్పాటుపై నిర్లక్ష్యమెందుకు ?

(మొదటి పేజీ తరువాయి..)

దీనితో 2018 జనవరి 4వ తేదీన డీపీఆర్‌తో కూడిన ప్రణాళికను అప్పగించడంతో పాటు తరగతులను రారంభం చేయాలని కేంద్ర మానవ వనరుల మంత్రిత్వశాఖ కార్యదర్శికి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి నివేదిక అందించారు. అనంతరం గిరిజన యూనివర్శిటీ కోసం రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ ఏర్పాట్లు జరిపి సర్వే నెం.837, 53/1లో 337 ఎకరాల భూమిని సేకరించి గిరిజన సంక్షేమశాఖకు అప్పగించినట్లు తెలుస్తుంది. గిరిజన యూనివర్సిటీ కోసం కేంద్రం బడ్జెట్‌లో 10 కోట్ల రూపాయలు కేటాయించింది. 7 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ విభజన హామీ కాగితాలకే పరిమితమైంది. సెంట్రల్ యూనివర్సిటీ ఒప్పందం ప్రతిపాదిత స్థలాన్ని సందర్శించి సంతృప్తి వ్యక్తం చేసి తాత్కాలికంగా తరగతుల నిర్వహణకు ఏర్పాటు కోసం ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో జాకారంలో వైటీసీ యూత్ ట్రైనింగ్ కాలేజిలో తరగతుల నిర్వహణకు మరమ్మతులు చేయాల్సిందిగా ఐటీడీఏ అధికారులను ఆదేశిస్తే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేశారు. తరగతుల నిర్వహణను సెంట్రల్ యూనివర్సిటీకి అప్పగిస్తున్నట్లు కేంద్ర విద్యాశాఖా మంత్రి ధర్మేంద్ర పధాన్ ప్రకటించి 2019 20 విద్యా సంవత్సరం నుండి తరగతులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. గిరిజన యూనివర్శిటీ, గిరిజన ప్రాంతాల మీద ప్రభుత్వాలు, అధికారుల సవతి తల్లి ప్రేమ మూలంగా ములుగు గిరిజన యూనివర్సిటీ పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైంది. భూసేకరణ జరిగి భూములు అప్పగించి తాత్కాలికంగా వసతులు ఏర్పాటు చేసినప్పటికీ తరగతులు ప్రారంభించపోవడానికి కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని అవలంభిస్తున్నట్లు బీఆర్ఎస్, వామపక్షాలు పేర్కొంటున్నాయి. విభజన హామిలో భాగంగా ఏపీకి మంజూరైన గిరిజన విశ్వవిద్యాలయం విజయనగరంలోని జిల్లాలోని మర్రివలసలో 2019 లో ప్రారంభించి రెండేళ్లుగా తరగతులు నిర్వహణ జరుగుతుంది. అక్కడ 40 కోట్ల రూపాయలు మంజూరీ చేసిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు రూ. 10 కోట్లు ప్రకటించి తరగతి గదులు ప్రారంభించకపోవడం శోచనీయం తక్షణమే కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరీ చేసి తరగతులు కూడా ప్రారంభించకపోవడం శోచనీయం తక్షణమే కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరీ చేసి తరగతులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. గిరిజన ప్రాంతమైన ములుగులో గిరిజన అభివృద్ధికి చొరవ చూపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

### వేరే ప్రాంతానికి తరలిపోతున్నట్లు ప్రచారం... రంగంలోకి దిగిన మాజీ ఎంపీ సీతారాంనాయక్

ములుగు గిరిజన యూనివర్సిటీ వేరే ప్రాంతానికి తరలిపోతున్నట్లు ప్రచారం జరుగుతుండటంతో మాజీ ఎంపీ అజ్మీర సీతారాంనాయక్ రంగంలోకి దిగి కొద్ది రోజుల క్రితం గట్టమ్మ దేవాలయం వద్ద బిఆర్ఎస్, వామపక్ష పార్టీలు ఒకరోజు దీక్ష చేపట్టి నిరసన తెలిపారు. అలాగే గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుపై బిఆర్ఎస్ తోపాటు ములుగు ఎమ్మెల్యే సీతక్క సైతం కేంద్ర ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ములుగు జిల్లాలోని గిరిజన ప్రజలు యూనివర్సిటీ ఏర్పాటులో జాప్యం చేయడం పట్ల కేంద్ర ప్రభుత్వం తీరుపై నిరసన వ్యక్తం చేస్తున్నారు.

### గిరిజనులకు కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుంది : మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్

కొత్త రాష్ట్రాల విభజనలో షెడ్యూల్ 13, క్లాజ్ 3 ప్రకారం ములుగులో గిరిజనులకు గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాల్సి ఉండగా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్ తెలిపారు. ఇంత వరకు కేబినెట్ ఆమోదం పొందలేదని, చట్టమే కాలేదని అన్నారు. యూనివర్సిటీ ఏర్పాటుకు కావాల్సిన 337 ఎకరాల భూమిని కూడా ఏర్పాటు చేశామని, 20 సార్లు ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన చెందారు. యూనివర్సిటీ ఏర్పాటు జరిగితే గిరిజనులతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఉన్నత చదువులకు వెళ్లే అవకాశం ఉంటుందని తెలిపారు.

# గడపగడపకు టాబ్లెట్స్

(మొదటి పేజీ తరువాయి..)

దీంతో వారి దవాఖానాల చుట్టూ తిరుగకుండా ఇంటి దగ్గరకే పంపించడంతో ఇబ్బందులకు చెక్ పెట్టినట్లు అయింది. ఇప్పటికే బీపీ,షుగర్ వ్యాధిలతో బాధపడుతున్న వారిని గుర్తించడం జరిగింది, వీరందరికి స్థానిక ఏఎన్ఎంలు, ఆశా వర్కర్ల ద్వారా ప్రతి నెలకు సరిపడా మందులను అందజేస్తున్నారు. వీరికి ప్రతి నెల ఉచిత మందు కిట్‌లను అందజేస్తున్నారు.షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా టెస్ట్‌లు చేసి,రిపోర్టు వెంటనే ఇవ్వడంతో పాటు మందులను కూడా అందజేస్తున్నారు. ఈ వ్యాధులతో బాధపడుతున్న వారు ప్రైవేట్ ఆస్పత్రుల చుట్టూ తిరుగుతూ వేలల్లో పైసలు ఖర్చు చేస్తుండగా, వారికి మెరుగైనా వైద్యం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది.వైద్యం కోసం పట్టణ ప్రాంతాలకు వెళ్లి అవస్థలు పడుకుండా మెరుగైనా వైద్యాన్ని ఇంటికే తీసుక వచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. బీపీ,షుగర్ బాధితులు ఇబ్బందులు పడడంతో పాటు ఆర్థిక భారం లేకుండా పరీక్షలు చేయడం, అసరమైనా మందుల అందజేయడం జరుగుతుంది. దీంతో బాధితుల తమకు ఇంటికే మందులు రావడంతో హార్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఆరోగ్య కేంద్రంతో పాటు ఉప కేంద్రాల్లో పూర్తి స్థాయిలో వైద్య సేవలందించేందుకు అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ, వారి వైద్య సలహాలు,సూచనలు సైతం ఇస్తున్నారు. దీంతో ప్రభుత్వం అందించే ఉచిత కిట్స్ బాధితులకు ఎంతో ఉపయోగపడుతున్నాయని,దీనికి ప్రభుత్వానికి రుణపడి ఉన్నామన్నారు.

# చెరకు రైతులకు చేదును మిగిల్చిన మధుకాన్ షుగర్స్





**నేలకొండపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త:** మధుకాన్ సంస్థల వ్యవస్థాపకుడు, టిఆర్ఎస్ పార్టీ లోక్‌సభాపక్ష నాయకుడు నామా నాగేశ్వరరావు మధుకాన్ షుగర్స్‌కు వస్తున్నాడని గంపెడు ఆశలతో వచ్చిన చెరకు రైతులకు నిరాశనే మిగిల్చింది. చెరకు రైతులకు తీపి కబురు అందుతుందని ఆశించిన చెరకు రైతాంగానికి చేదు అనుభవాన్ని మిగిల్చింది. మధుకాన్ షుగర్స్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ యాజమాన్యం చెరకు మద్దతు ధర ప్రకటిస్తుందని ఆశించిన చెరకు రైతులకు నైరాశ్యం కల్గించింది. ఒక దశలో మధుకాన్ షుగర్స్ ఎండి నామా కృష్ణయ్య వాహనాన్ని అడ్డగించిన చెరకు రైతులు తీవ్ర ఆగ్రహంను వ్యక్తం చేసారు. ఫ్యాక్టరీ యాజమాన్యం తీపి కబురు చెబుతారని భావించిన చెరకు రైతులకు చేదు మిగిల్చింది. 2022-23 సంవత్సరంకు గాను రాజేశ్వరపురం గ్రామ సమీపంలోని మధుకాన్ షుగర్స్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ నందు 21వ చెరకు క్రషింగ్ ప్రారంభోత్సవానికి ఆదివారం ఫ్యాక్టరీకి వచ్చిన చెరకు రైతులకు కల్గిన చేదు అనుభవం ఇది. మధుకాన్ షుగర్స్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ నందు మధుకాన్ సంస్థల వ్యవస్థాపకుడు, టిఆర్ఎస్ లోక్‌సభాపక్షనేత, ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావు దంపతులు ఆదివారం ఫ్యాక్టరీలో దేవుని చిత్రపటంల ముందు పూజలు చేసారు. అనంతరం చెరకు క్రషింగ్‌ను ప్రారంభించారు. ఆతర్వాత ఫ్యాక్టరీ చరిత్ర, లాభనష్టాల గురించి నామా నాగేశ్వరరావు సుధీర్ఘోపన్యాసం చేసారు. ఫ్యాక్టరీ 20ఏళ్ళ చరిత్రలో 17 సార్లు నష్టాలు, 3సార్టు మాత్రమే లాభాలు వచ్చాయని ఎంపి నామా నాగేశ్వరరావు చెప్పారు. నేను రైతు బిడ్డను, ఈ ఫ్యాక్టరీ రైతులదని ఆయన చెప్పారు. నష్టాలు వస్తున్నా రైతుల కోస ం ఫ్యాక్టరీ నడుపుతున్నామని ఆయన చెప్పారు. కానీ, ఈ ఏడాది ఫ్యాక్టరీలో చెరకు క్రషింగ్ సీజన్‌కు చెరకు మద్దతు ధర ప్రకటించకుండానే ఫ్యాక్టరీలో చెరకు క్రషింగ్ ప్రారంభించడం పట్ల చెరకు రైతులు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఫ్యాక్టరీలో నామా నాగేశ్వరరావు ఉండగానే ఫ్యాక్టరీ ఎండి నామా కృష్ణయ్య కారును రైతులు అడ్డగించి ఆంధోళన చేసారు. మద్దతు ధర ప్రకటించాలని రైతులు డిమాండ్ చేసారు. అయినా ఏమాత్రంపట్టనట్లుగా ఫ్యాక్టరీ యాజమాన్యం తమ వాహనాలలో వెళ్ళటంతో చెరకు రైతులు కొంత సేపు ఆంధోళన చేసారు. ఇక్కడి ఫ్యాక్టరీ చెరకు క్రషంగ్‌లో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు నలమల వెంకటేశ్వరరావు, చెరకు అభివృద్ధి మండలి అద్యక్షుడు నెల్లూరి లీలాప్రసాదు, నేలకొండపల్లి ఎంపిపి వజ్జా రమ్య, ఫ్యాక్టరీ సిజిఎం కోటయ్య, సిడిసి మాజీ చైర్మన్ యాజా విష్ణువర్ధన్‌రెడ్డి, రైతు సంఘాల ప్రతినిధులు రచ్చా నర్సింహరావు, నెల్లూరి భద్రయ్య, మంకెన వెంకటేశ్వరరావు, కడియాల శ్రీనివాసరావు, దండా రంగయ్య, బోనగిరి కిరణ్, చింతనిప్పు సైదులు, కమధనపు కిషన్‌రావు పాల్గొన్నారు.

## ఎన్‌సీసీ ఎయిర్‌వింగ్ విద్యార్థుల ఎంపిక



**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు13 ప్రభాతవార్త :** ఎన్‌సీసీ నాల్గవ తెలంగాణ బెటాలియన్ ఎయిర్‌వింగ్ యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ విభాగం యందు 2022-23 విద్యాసంవత్సరానికి ఫ్లయింగ్ ఆఫీసర్ డాక్టర్ బి.ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్‌సీసీ ఎయిర్‌వింగ్ అధికారులు జూనియర్ వారంట్ ఆఫీసర్ రాజేందర్‌కుమార్ శర్మ, సర్జెంట్ బాలకృష్ణ కార్పోరెల్ సతీష్ పాల్గొని ప్రథమ సంవత్సరం విద్యార్థుల యొక్క ధ్రువీకరణ పత్రాలను పరిశీలించి వారికి శారీరక కొలతలతోపాటు ఇంటర్వ్యూనిర్వహించి మంచి నైపుణ్యం గల 20మంది మహిళలు, 40మంది పురుషులను ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, 25మంది సీనియర్ క్యాడేట్స్ పాల్గొన్నారు.

## వేలేరు సీపీఐ పార్టీ కార్యదర్శి శంకర్ ను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నాం

### సీపీఐ జిల్లా కార్యదర్శి కకనరె బిక్షపతి




**వేలేరు నవంబర్12ప్రభాతవార్త:** పార్టీ వ్యతిరేక కార్యకాలాపాలకు పాల్పడుతున్న వేలేరు మండల సీపీఐ పార్టీ కార్యదర్శి మేకల శంకర్ ను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మేకల శంకర్ తన వ్యక్తిగత స్వార్దం కోసం కన్నతల్లి లాంటి పార్టీకి ద్రోహం చేశాడని అన్నారు. పేదల పక్షాన నిలబడి పలు ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడుతున్న పార్టీ సీపీఐ మాత్రమేనని అన్నారు. ఒకరిద్దరు నాయకులు తమ స్వలాభం కోసం పార్టీ మారినంత మాత్రనా కార్యకర్తలు పిర్టీలోనే ఉన్నారని తెలిపారు. సీపీఐ పార్టీకి ద్రోహం చేసిన వారికి రానున్న రోజుల్లో ప్రజలే తగాన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## సైబర్ అవర్నెస్ రన్‌లో పాల్గొన్న సర్పంచ్‌లు



**రాయపర్తి, నవంబర్ 13, ప్రభాతవార్త** సైబర్ క్రైమ్ అవెర్నెస్‌లో భాగంగా వర్ధన్నపేట సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఐదు కిలోమీటర్లు పరుగు పందెంలో బురహాన్‌పల్లి సర్పంచ్ సూదుల దేవేందర్ ఆధ్వర్యంలో యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల సర్పంచ్‌లు రెంటాల గోవర్ధన్‌రెడ్డి, గారే నర్సయ్య, భూక్య భద్రునాయక్ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా అసిస్టెంట్ ఫోర్‌మెన్ మెకానికల్ రాత పరీక్ష

**కొత్తగూడెం, నవంబర్ 13 - ప్రభాతవార్త:** సింగరేణిలో అసిస్టెంట్ ఫోర్‌మెన్ మెకానికల్, టీఅండ్ఎస్ గ్రేడ్ సీ పోస్టుల భర్తీ కోసం ఇంటర్నల్ అభ్యర్థులకు ఆదివారం రాత పరీక్ష నిర్వహించారు. మహి ళా డిగ్రీ కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జీఎం పర్సనల్ బసవయ్య పరిశీలించారు. మొత్తం 56 పోస్టులకు గాను 149 మంది అభ్యర్థులకు హాల్ టిక్కెట్లు జారీ చేశారు. మొత్తం 144 మంది పరీక్ష రాశారు.

సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సీసీ కెమేరాల నిఘా మధ్య పరీక్షను పకడ్బందీగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ ధన్పాల్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ శారద, వేణుగోపాల్, పీవీఎస్ శాస్త్రీ, ప్రవీణ్ కుమార్, పీవో హాషీమ్ పాషాలు పాల్గొన్నారు.

# సంక్షేమ విద్యార్థులకు కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలం

## ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లాకార్యదర్శి యార ప్రశాంత్

*నర్సంపేట, నవంబర్ 13, ప్రభాతవార్త*




సాంఘీక సంక్షేమ గురుకులాల్లో విద్యన భ్యాసిస్తున్న విద్యార్థులకు కనీస వసతులు కల్పించ డంలో ప్రభుత్వం విఫలమైందని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ అన్నారు. ఆదివారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ కేంద్రంలో ఎస్సీ హాస్టల్లో సభ్యత్వం నమోదు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ విదాన్యర్థులకు అండగా ఉంటూ విద్యార్థుల సమస్యలపై సమరశీల పోరాటాలు చేస్తుందని ఆయన అన్నారు. అంతేగాక ప్రభుత్వ విద్య వ్యతిరేక విధానాలపై, కార్పొరేటీకరణ, వన్యతిరేకంగా పోరాటాలు చేస్తూ విద్యార్థులకు అండగా ఉంటుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్య వ్యవస్థను నాశనం చేస్తూ కార్పొరేట్ వ్యక్తులతో చేతులు కలిపి పేద విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నాయని చూస్తున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతేగాక సంక్షేమ విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విపలమైందని అన్నారు. విద్యార్థులకు అండగా అనారోగ్యానికి గురువుతున్న పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా సంక్షేమ హాస్టళ్ల పట్ల విద్యా వ్యవస్థ పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొద్దు నిద్ర వీడాలని ఆయన ఏద్దేవా చేశారు. వెంటనే పెరిగిన ధరలకు అనుగుణంగా మిస్ చార్జీలు కాస్మొటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. అంతేగాక విద్యార్థులకు ఎప్పుడు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వారి సమస్యల పట్ల ఆందోళనలు చేస్తూ వారికి అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గణేష్, సాహితి, సంతోష్, మునేందర్, గణేష్, నితిన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌పై దాడిని

# ఖండించిన కళాకారులు

*నర్సంపేట, నవంబర్ 13, ప్రభాతవార్త*

మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌పై దాడిని కవులు కళాకారులు తీవ్రంగా ఖండించారు. ఆదివారం మానుకొండూరు ఎమ్మెల్యే, దళిత నేత, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ డా.రసమయి బాలకిషన్‌పై నియోజకవర్గంలోని గన్నేరువరం గుండ్లపాడు రహదారిపై కొంత మంది యువకులు డబుల్ రోడ్డు వేయాలని ధర్నా చేస్తూ మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌పై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ఇది ముమ్మాటికి బావ ప్రకటన స్వేచ్ఛపై జరిగిన దాడిగానే పరిగణించాలని, బావ ప్రకటన స్వేచ్ఛను అడ్డుకోవాలని కొద్ది మంది దుండగులు, తన అభివృద్ధిని ఓర్చుకోలేని దుందుడుకువాదులు డబుల్ రోడ్డు పేరుతో పాపటల పెద్దన్నపై దాడి చేయడం పరికి చర్య అని అన్నారు. అరచేతికి అడ్డుపెట్టి సూర్యకాంతిని ఎలాగైతే ఆపలేమో, అభివృద్ధి చేసే పాటల పెద్దన్న రసమయి బాలకిషన్ ఎదుగుదలను కూడా ఈ దొంగ దాడులతో ఆపలేరని దుండగలు దీన్ని గుర్తించాలని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు తాళ్ల సునిల్, గాదెపాక బాబు, గొలుసుల రంజిత్, జూపాక శివ, కందగట్ల రామకృష్ణ, ఎలబోయిన రాజు, పత్రి కుమారస్వామి, బరిగెల వెంకటేశ్వర్లు, ఇజ్జగిరి గణేష్,ఝాన్సీ, అనిత, మేకల విజయ, భరత్, సతీష్, సమ్మయ్య, కొత్తపెల్లి కుమార్, ఆనందం తదితర కళాకారులు ఖండించారు.

## 18న జాతర దుకాణాల వేలంపాట

*భీమదేవరపల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త*



వీరభద్ర దేవస్థానం జాతర దుకాణాల వేలంపాటలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈఓ కిషన్ రావు తెలిపారు. ఆదివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 18న దేవస్థాన దుకాణాల బహిరంగ వేలం పాటలు నిర్వహించడం జరుగుతుందని కొబ్బరికాయలు గుమ్మడికాయలు కోర మీసాలు అమ్ముకునే సంవత్సరకాల పరిమితి ధరావత్ రూపాయలు లక్షా యాభై వేలు, గుమ్మడి కాయలు కోరమీసాలు అమ్ముకునే రెండు నెలల కాలం పరిమితి ధరావత్ రూ. 1లక్షా 50 వేలు, పుట్నాలు ప్యాలాలు అమ్ముకునే నేల కాలపరిమితి ధరావత్ రూ. 10వేలు, తలనీలాల సేకరణ ఒక నెల కాలపరిమితికి 5వేలు, పార్కింగ్ జాతర సమయంలో రూ. 30 వేలు, కొబ్బరి ముక్కల సేకరణ సంవత్సర కాల పరిమితి రూ. 50వేలు, ఎండు కొబ్బరి ముక్కలు బట్టలు బియ్యం చీరలు సేకరణ సంవత్సరకాల పరిమితికి రూ. 30వేలు, జాతర సమయంలో తడకలు పందిళ్లు వేయుటకు రూ. 10వేలు, విద్యుత్ దీపాలంకరణ రూ. 10వేలు, సున్నాలు రంగులు వేయుటకు రూ. 10వేలు వంట సామాగ్రి టెంట్ హౌస్ సామాగ్రి రూ. 10వేలు, చింత చెట్టు పల సేకరణకు రూ. 5వేల వేలం పాట దారులు ధరావత్ పాటకు 50% సొమ్మును డిడిద్వారా సీల్డ్ కవర్‌లో హెచ్‌వేలం పాట దారుడు జమానత్ దారుడు జాతీయ బ్యాంక్ చెక్కులు ఇవ్వాల్సి ఉంటుందని ప్రతి వేలం పాట దారుడు ఆధార్‌కార్డు ఇవ్వవలెనని, హెచ్ వేలంపాట దారుడు సబ్ లిజ్ ఇతర పేరు మీదికి ట్రాన్స్‌ఫర్ చేసి లైసెన్స్ రద్దు చేసి దేవాదాయ శాఖ చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రూ. 100 స్టాంప్ పేపర్ మీద దేవాదాయ శాఖ వేలంపాట నియమ నిబంధనలకు లోబడి ఉంటామని వ్రాసి ఇవ్వాల్సి ఉంటుందని గత వేలంపాటలో బకాయి ఉన్నవారు అనర్హులని ఆలయ ఈఓ తెలిపారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్న ఎమ్మెల్యే

*గూడూరు, నవంబర్ 13, ప్రభాతవార్త*

ఐకెపి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలలో ఏర్పాటు చేయనున న్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ ఈనెల 13న ప్రారంభించనున్నట్లు టిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి నూకల సురేందర్ తెలిపారు. మండలంలోని నాయకపల్లి, అయోధ్యాపురం, గూడూరు గ్రామాలలో ఐకెపి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నందున ఎమ్మెల్యే ఈ మూడు గ్రామాలలో ఉదయం 10 గంటల నుండి పర్యటించి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తారని తెలిపారు. మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్‌పార్టీ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కిరాణషాపులో చోరీ

*కేసముద్రం, నవంబర్ 13, ప్రభాతవార్త*

పట్ట పగలే ఓ కిరాణం షాపులో చోరీ జరిగిన సంఘటన మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఆదివారం జరిగింది. ఉప్పరపల్లి గ్రామంలోని టేకుల మల్లారెడ్డి నిర్వహిస్తున్న కిరాణం దుకాణంలో ఆదివారం కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు సరుకులు కొనేందుకు వచ్చినట్లు నటించి చోరీకి పాల్పడినట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు. దుకాణంలో సరుకులు ఖరీదు చేస్తున్నట్లు వ్యవహరిస్తూనే దుకాణం నుండి రూ.39 వేల నగదును ఎత్తుకెళ్లినట్టు ఎస్ఐ తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## అన్నితానై పార్టీ కార్యకర్త దశదిన కర్మ ఏర్పాట్లు

### కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా వరన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్

*మామునూర్ నవంబర్13 ప్రభావార్త:*



గ్రేటర్ వరంగల్ 43వ డివిజన్ మాజీ అధ్యక్షుడు యాడల హరిప్రసాద్ సంతాప సభకు వరన్నపేట ఎమ్మేల్యే అరూరి రమేశ్ హాజరై వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియ జేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యడల ప్రసాదన మరణం డివిజన్ టిఆరెస్ పార్టీకి తీరని లోటని వ్యక్తిగతంగా బాదాకరం అని అన్నారు. రాంగోపాల్ పూరంలో హరి ప్రసాద్ కుటుంబానికి అన్నివేళలా ఆదుకుంటామని, వారి కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు. అతిత్వరలో వారికి ఉండడానికి ఇంటిని నిర్మించి ఇస్తామని వారి పిల్లలకు చదువు విషయంలో వ్యక్తిగతంగా సహాకరిఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖాజీపేట ధర్గా పిఎసిఎస్ చైర్మన్ ఊకంటి వనం రెడ్డి, కార్పొరేటరన ఈదురు అరుణ విక్టర్, డివిజన్ నాయకులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## బాదిత కుటుంబాలను పరామర్శించిన రేవూరి

*నల్లబెల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని ఇటీవల మృతిచెందిన అల్లం నర్సురెడ్డి, నందిగామ గ్రామంలో బిజెపి నాయకుడు గాజులపాటి రవి తల్లి మృతిచెందంతో ఆ కుటుంబాలను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆదివారం పరామర్శించి ఆ కుటుంబాలకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. అనంతరం ముచ్చింపుల గ్రామానికి చెందిన బొట్ల రాజు, రోడ్డు ప్రమాధంలో ఇటీవల గాయాల పాలు కాగా బాదితున్ని పరామర్శించి అండగా ఉంటానని భరోసా కల్పించారు.

## యువతి అదృశ్యం

*ఖానాపురం, నవంబర్ 13, ప్రభాతవార్త*



యువతి అదృశ్యమైన సంఘటన మండలంలోని బుదరావుపేట గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం షేక్ షాగుప్తా అనే యువతి ఇదే గ్రామంలో ఇంటర్ సెకండియర్ చదువుతుందని సెప్టెంబర్ 28వ తేదిన కాలేజికి వెళ్లి వస్తానన్న అమ్మాయి ఈ రోజు మట్టుకు తిరిగి రాలేదని అన్నారు. బందువుల ఇంట్లో, స్నేహితుల ఇంట్లో తిరిగిన ఆచూకి లభించలేదని అన్నారు. యువతి తండ్రి షేక్ గుమ్సా అలీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు.

## గ్రామానికి కీడు వచ్చిందని,వన భోజనాలు

### మూడ నమ్మకాలతో గ్రామస్తులు

*దంతాలపల్లి, నవంబర్ 13,ప్రభాతవార్త*



ఇప్పుడున్న కంప్యూటర్ యుగం కాలంలో ఇంకా అనేక గ్రామాల్లో కొంతమంది వ్యక్తులు చెప్పే మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోతున్నారు. అంతేకాకుండా కొన్ని గ్రామాల్లో ఏదైనా అపకారం జరిగితే ఖచ్చితంగా కీడు వచ్చిందనే మూడ నమ్మకాలతో ప్రజలు ఆ భ్రమలో ఉంటూ రకరకాల భూతవైద్యులు చెప్పే మాటలు నమ్మి ఇంకా మోసపోతూ ఆర్థికంగా నష్టపోతున్నారు. ఇలాంటి సంఘటనే మండలంలోని బీరిశెట్టిగూడెంలో గత కొద్ది రోజుల క్రితం నుండి వరుసగా ముగ్గురు వ్యక్తులు వివిధ కారణాలతో మృతిచెందారు. ఈ విషయంపై ఇదే అదునుగా భావించిన కొంతమంది వ్యక్తులు ఎలాంటి అనుమానం లేకుండా ప్రశాంతంగా ఎవరి పనులు వారు చేసుకుంటూ జీవిస్తున్న క్రమంలో గ్రామానికి కీడు సోకడం వల్లనే వరుసగా మరణాలు జరుగుతున్నాయని చెప్పడంతో అది నమ్మిన గ్రామప్రజలు ఆదివారం గ్రామంలోని ప్రజలంతా గ్రామశివారు ప్రాంతంలోని మామిడి తోటలోకి వనభోజనాలకు వెళ్లారు. ఇప్పుడున్న ఆధునిక కాలంలో కూడా ఇలాంటి మూడ నమ్మకాలు నమ్మి ప్రజలు మోసపోతున్నారని ఇలాంటి సమయంలో గ్రామప్రజలకు మూడనమ్మకాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులు, పలు స్వచ్ఛంద సంస్థలపై ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.




# సమీకరణలతో మారే పరిణామాలు!

**- రాబోయే సార్వత్రిక ఎన్నికల దడ - యోచనలో ప్రజా ప్రతినిధులు- దీపం ఉండగానే చక్కదిద్దుకోవాలి!**

<u>పరకాల- ప్రభాతవార్త</u>

మునుగోడు ఉప ఎన్నికలు ఇచ్చిన తీరును పలు రాజకీయ పార్టీలు ఆత్మ పరిశీలన చేసుకునే పరిస్థితులను కల్పించాయి. దీంతో ప్రధాన రాజకీయ పార్టీలకు సార్వత్రిక ఎన్నికల దడ మొదలైనట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. రాభోయే పరిణామాలపై సమీకరణలపై దృష్టి సారించినట్లు తెలుస్తోందని రాజకీయ అనుభవజ్ఞుక్షలు చెబుతున్నారు. ఈ క్రమంలో పరకాల నియోజకవర్గ పరిధిలో గొడ్లమీద పిల్లులు అన్న చందంగా అనుకూల సమయం ఆసన్నం కోసం వేచి చూస్తున్నారు. మరోవైపు ఒక ప్రధాన పార్టీ అలాంటి నేతలు. ప్రజాప్రతినిధులు కోసం పార్టీ ఆఫీస్ తలుపులు తెరిచి ఉంచాలని



బాహాటంగానే చెబుతోంది. ఈ క్రమంలో ఆ నేతలు యోచనలో పడ్డారని చర్చనీయాంశంగా మారింది. అలాగే తమ పార్టీ నుంచి రాభోయే ఎన్నికల్లో టికెట్ నాకే అని అత్యంత ఆశతో కొందరు నేతలు గిరి గీసుకొని నమ్మకంతో ఉన్నారు. అదితే అదిష్టాన నేతలు టికెట్ ఆశపడుతున్న వారిలో ఎక్కువ మంది ఓటర్లు ఎవరివైపు ఉన్నారని అభిప్రాయాలపై ఇప్పటి నుంచే ఆరా తీస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఆయా పార్టీలో టికెట్ ఆశిస్తున్న వారి విషయంలో కొందరి పట్ల విముఖత ఉన్నట్లు అధిష్టానం దృష్టికి వచ్చినట్లు ఆయా పార్టీల అధిష్టానం వర్గీయులు చెబుతున్నారు. కొన్ని పార్టీలు సందిగ్ధ పరిస్థిలుల్లో ఉన్న నేతలను తమ పార్టీలో చేర్చుకునేందుకు తీవ్రంగానే ప్రయత్నిస్తున్నాయని సమాచారం. టికెట్ తమదేనన్న ధీమాతో ఆయా నేతలు ఇప్పటికే గ్రామాలలో పర్యటిస్తూ ప్రజలను కలుసుకోవడంతో పాటు మృతులు, బాదిత కుటుంబాలను పరామర్శించే కార్యక్రమాలతో పర్యటనలు కొనసాగించడం గమనార్హం. కాగా రాభోయే సార్వత్రిక ఎన్నికల నాటికి సమీకరణల ప్రభావంతో పరినామాలు తారుమారయ్యే అవకాశాలు మెండుగా గోచరిస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయలు వ్యక్తం చేయడం గమనార్హం.

## ఇక తెర మీదికి వచ్చే పథకం.... నిరుద్యోగ భృతి?

**- యువతను మాయ చేసే ఆకర్షణ!- యువ ఓటర్లపై గురి!**

<u>పరకాల- ప్రభాతవార్త</u>

ప్రస్తుతం రాజకీయ పార్టీలని నిరద్యోగ యువజన ఓటర్లపైనే దృష్టికి సారిస్తున్నాయి. ఇప్పటి వరకు జరిగిన ఉప ఎన్నికలలో అప్పటికప్పుడే కొత్త పథకాలు పుట్టుకొచ్చాయి. ఆ పథకాలు కొత్త మేరకు ప్రధాన భూమిక పోషించాయని అనడంతో సందేహం లేదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఉప ఎన్నికలలో ఓటర్లు కనివిని ఎరుగని తరహాలో తీర్పును ఇచ్చారు. కాగా రాభోయే సార్వత్రిక ఎన్నికలలో ఆమోదయోగ్యమైన పథకాన్ని తెరమీదికి వచ్చే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి తొలి ఎన్నికల సందర్భంగా నుంచి నిరుద్యోగ భృతి అంటూ హామీ ఇస్తూనే వస్తుందని నిరుద్యోగ యువత విమర్శిస్తూనే ఉంది. అయితే ఓటర్లలో అత్యధికంగా ఉన్న నిరుద్యోగ యువజనులను తమ పార్టీ వైపు తిప్పుకోవడానికి ప్రధాన పార్టీలలో నిరుద్యోగ బృతి అనే పథకం ప్రధానంగా ముందుండేలా పోటీపడే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆ యువత ఆశపడుతుంది. ఇంకా 300 రోజులలోపే వచ్చే సార్వత్రిక ఎన్నికలలో నిరుద్యోగ బృతి అనే అంశం ప్రధాన హామీగా అవరించే అవకాశం లేకపోలేదని యువజనులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వర్గాల వారిగా కులాల వారిగా పథకాలు ప్రకటించడం ఉప ఎన్నికల ద్వారా నూతన ఒరవడిని సృష్టించాయని రాభోయే సార్వత్రిక ఎన్నికల్లో కూడా ప్రముఖంగా నిరుద్యోగ బృతి అనే పథకం అవరించనుందని భావిస్తున్నారు.

## ప్రజలు ఆకాంక్షలకు అక్షర రూపం కాళోజి కవిత్వం

<u>పరకాల, నవంబర్ 13, ప్రభాతవార్త</u>

తెలంగాణ ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్షలకు అక్షర రూపం కాళోజీ కవిత్తమని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ కమిటీ నిర్వహించిన ప్రజాకవి కాళోజి వర్ధంతి సందర్భంగా కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మడికొండ శ్రీను మాట్లాడుతూ... నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా కలం ఝులిపించిన కవిత్త మూర్తి కాళోజి అని, ఆయన కవిత్వం తెలంగాణ జీవన చలన శీలతకు అచ్చమైన నిదర్శనమని, ఆయన జీవితం తెలంగాణ చైతన్యానికి దర్పణం అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కాళోజి తన గళాన్ని, కలాన్ని ఆయుధంగా వాడారని కొనియాడారు. సీమాంధ్ర పెట్టుబడి దారులతో పాటు రాష్ట్ర సాధనకు అడ్డుగా నిలిచిన స్థానిక నాయకులపై కూడా కాళోజి విమర్శనాస్త్రాలు సంధించారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణకు చెందిన వైతాళికులను, మహనీయులను, వాగ్గేయ కారులను, కవులను, సాహితీవేత్తలను, ప్రముఖులను ముఖ్యమంత్రి కల ్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గుర్తించి వారి జయంతి, వర్ధంతి వారి గుర్తుగా ఎన్నో కార్యక్రమాలు తెలంగాణ బాషా సంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహిస్తున్నారన్నారు. ప్రజాకవి కాళోజి స్ఫూర్తిని సీఎం కేసిఆర్ కొనసాగిస్తున్నారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు చెందిన వైతాళికులను మహానుభావులను, కవులను సాహితి వేత్తలను, నిర్లక్ష్యం చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత దాశరథి, చాకలి ఐలమ్మ, కొమురంబీమ్, సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్, సురవరం ప్రతాపరెడ్డి లాంటి మరెందరో మహానుభావులం దరిని అధికారికంగా స్మరించుకుంటున్నామన్నారు. ప్రజాకవి కాళోజి ఆనాటి పాలకులను, వారి నిరంకుశ త్వానికి వ్యతిరేకంగా వారు అనుసరిస్తున్న విధానాలపై కలం ఎక్కుపెట్టి ప్రజలను చైతన్య పరచడానికి వారికి అర్థమయ్యే భాషలో కవిత్వాన్ని, కతలను, పాటలను రచించారన్నారు. స్వాతంత్ర్య సమరయోదులుగా తెలంగాణ ఉద్యమం నాయకుడిగా ఎంతో మంది ఉద్యమకారులకు స్పూర్తిగా నిలిచారన్నారు. పుట్టుక నీది బతుకంతా దేశానిది అని ఇచ్చిన పిలుపు ప్రతి ఒక్క తెలంగాణ ఉద్యమకారులకు



స్ఫూర్తి నిచ్చిందన్నారు. కాళోజి రచించిన రచనలు ఎంతో మందిని కదిలించాయన్నారు. ఒక్క సిరాచుక్క లక్షలాది మెదండ్లను కదిలించిన మాదిరిగా కాళోజి రచనలు ఉద్యమాలకు ఊపిరిగా నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువతా తెలంగాణ హెల్త్ యూనివర్సిటికి గౌరవంగా కాళోజి నారాయణరావు హెల్త్ యూనివర్సిటిగా నామకరణం చేసి ప్రభుత్వం గౌరవించిందన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ సమితి సభ్యులు పావుశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, పిఎసిఎస్ పరకాల వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్‌రెడ్డి, కౌన్సిలర్ మడికొండ సంపత్‌కుమార్, మార్క ఉమాదేవి రఘుపతి, పిఎసిఎస్ డైరెక్టర్ పంచగిరి శ్రీనివాస్, నాయకులు బొచ్చు బాబురావు, బొచ్చు వెంకటేష్, బొచ్చు సాగర్, మంద విజేందర్, చెరుపల్లి రాజేందర్, చెరుపల్లి రామకృష్ణ, మరుపట్ల మహేష్, ఏకు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పల్లెలో ముదిరాజ్ జెండాను ఎగురవేయాలి



<u>పరకాల, నవంబర్ 13, ప్రభాతవార్త</u>

ప్రతి గ్రామంలో, పట్టణంలో, జిల్లా, రాష్ట్ర కేంద్రంలో ఈ నెల 21న ముదిరాజ్ జెండాలను ఎగురవేయాలని పరకాల మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో ముదిరాజ్ మహాసభ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ తెలంగాణ ముదిరాజ్ మహాసభ అద్యక్షులు బండి ప్రకాష్ ముదిరాజ్ ఈ నెల 21 నవంబర్‌న తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిఆర్భావ దినోత్సవం, అలాగే ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పల్లె పల్లెకు ముదిరాజ్‌గుండెల్లో చైతన్య ఎజెండా అనే నినాదంతో కూడిన గోడపత్రికను ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు. బండ ప్రకాష్ ముదిరాజ్ ఆశయాలను తెలంగాణ రాష్ట్రం మొత్తంలోని ముదిరాజ్ కులబాందవులు, ముదిరాజ్‌లు అంతా ఈ నెల 21న గ్రామ గ్రామాన ముదిరాజ్ మహాసభ జెండాను ఆవిష్కరించాలని అలాగే ముదిరాజ్‌ల స్థితిగతులను కేసిఆర్ అర్థం చేసుకొని వారికి అండగా నిలుస్తున్నారన్నారని అన్నారు. ముదిరాజ్ కులస్తులందరు ఏకమై గ్రామాల్లోని గల్లి నుండి డిల్లీ వరకు ముదిరాజ్‌ల రిజర్వేషన్లు, అలాగే పరిస్థితుల స్వరం వినిపించేటట్లు 21న మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ముదిరాజ్ సంఘ రాజకీయ నాయకులు ఉన్నత స్థితిలో ఉన్నవారు ఏకతాటిపైకి ముదిరాజ్‌లందరిని సామాజికంగా, ఆర్థికంగా పైకి ఎదగానికి సమస్యలన్నింటిని ముదిరాజ్‌లంతా సంఘటితమై పరిష్కరించుకోవాలన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా ముదిరాజ్‌లు లబ్ధి పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండలాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులను పట్టించుకోని వార్డెన్‌ని సస్పెండ్ చేయాలి

<u>పరకాల, నవంబర్ 13, ప్రభాతవార్త</u>

హాస్టల్ విద్యార్థులను పట్టించుకోని వార్డెన్‌ని వెంటనే సస్పెండ్ చేయాలని ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షులు బొజ్జ హేమంత్ డిమాండ్ చేశారు. ఆదివారం పరకాల పట్టణంలోని స్థానిక బీసీ బాలికల వసతి గృహాన్ని ఎంఎస్ఎఫ్ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా బొజ్జహేమంత్ మట్లాడుతూ... హాస్టల్ విద్యార్థులను వార్డెన్‌ను పట్టించుకోవడం లేదని గత రాత్రి ఒక విద్యార్థిని కడుపునొప్పికి గురైందన్నారు. వార్డెన్ కనీస బాధ్యత లేకుండా ఆ విద్యార్థినిని ఆసుపత్రికి తీసుకెళ్లకుండా కేవలం విద్యార్థులను పంపించారని ఆరోపించారు.



విద్యార్థులు రాత్రి తొమ్మిది గంటల సమయంలో రోడ్డుపై ఉన్నారని, ఉదయం హాస్టల్‌కి వెళ్లి విద్యార్థులను అడిగి తెలుసుకోగా వార్డెన్ పట్టించుకోవడం లేదని హాస్టళ్లలో పలు సమస్యల గురించి విద్యార్థుల తమ దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. భోజనం నాణ్యతగా ఉండడం లేదని సరైన సమయానికి భోజనాలు అందడం లేదని, మరుగుదొడ్లు సరిగ్గా లేవని వారు భావోగావ్వగానికి గురయ్యారన్నారు. విద్యార్థులు వార్డెన్‌కు పలు సార్లు చెప్పినా పట్టించుకోకుండా విద్యార్థులను బెదిరింపులకు గురి చేస్తూ ఎవరికి చెప్పుకోకుండా ఇబ్బందులు పెడుతుందని విద్యార్థులు చెప్పారని ఆయన చెప్పారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే హాస్టల్ వార్డెన్‌ను సస్పెండ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోగిల ప్రేమ్, మండల కార్యదర్శి ఒంటేరు వరుణ , పట్టణ కార్యదర్శి దైనంపల్లి అజయ్, వినయ్, సనత్, విద్యార్థినీలు, తేజస్విని, హిమబిందు, సౌమ్య, గంగోత్రి, రవళి, సౌజన్య, రాజేశ్వరి, పావని, రిషిత పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి మోసపోవద్దు

<u>రాయపర్తి, నవంబర్ 13, ప్రభాతవార్త</u>

సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి ఎవ్వరు బలికావోద్దని టిఆర్ఎస్ వరంగల్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అద్యక్షుడు ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. ఆదివారం సైబర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా వర్దన్నపేట సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5 కిలో మీటర్ల పరుగులో పోలీస్ కమీషనర్ తరుణ్‌జోషితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐదు కిలో మీటర్లు పరుగు పందాన్ని జెండా ఊపి ప్రారంభించారు. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకొని మోసపోయిన వారు కొందరు, పరువు పోతుందని భయపడి ప్రాణాలు వదులుకున్న వారు కొందరు, ఆర్థికంగా నష్టపోయి మానసికంగా కృంగిపోయేలా చేస్తున్న సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి మోసపోయినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి సమాచారం అందించాలని అన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించి యువతరాన్ని జాగృతం చేసేందుకు వరంగల్ పోలీసులు నడుం భిగించి ఇంతటి చక్కటి అవగాహన కార్యక్రమం చేపట్టినందుకు పోలీస్ వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీ సీతారం, ఏసీపి శ్రీనివాసరావు, సీఐ సదన్‌కుమార్, ఎస్ఐలు రామారావు, బండారి రాజు, మధవ్, రాయపర్తి ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, సర్పంచ్‌లు రెంటాల గోవర్ధన్‌రెడ్డి,



సుదుల దేవేందర్, గారే నర్సయ్య, భూక్య భద్రునాయక్, స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు యువత పాల్గొన్నారు.

# వంట కార్మికుల వేతనాలు పెంచాలి

**ఏఐటియూసి జాతీయ కార్యదర్శి**

**బివి.విజయలక్ష్మి**

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*

ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న వంట కార్మికుల వేతనాలు పెంచాలని ఏఐటియుసి జాతీయ కార్యదర్శి బివి.విజయలక్ష్మి డిమాండ్ చేశారు. ఆదివారం హనుమకొండలోని అమృత గార్డెన్స్‌లో ఏఐటియుసి అనుబంధ తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రెండవ రాష్ట్ర మహాసభలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.ప్రేమ్ పావని, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంపాల రవీందర్ అధ్యఓతన జరిగిన రెండవ మహాసభలలో బివివిజయలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తొలుత మహాసభల ప్రాంగణంలో యూనియన్ జాతీయ ఉపాధ్యక్షులు కమలారెడ్డి జెండావిష్కరించారు. ఈ సందర్భంగా బివి.విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుచున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న వంట కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయడం లేదని, దీంతో కార్మికులు శ్రమ దోపిడికి గురవుతున్నాని అన్నారు. పాఠశాలలో కార్మికులు స్వంత డబ్బులతో సరుకులు కొని విద్యార్థులకు భోజనం పెడితే బిల్లులు సకాలంలో రావడం లేదని, దీంతో కార్మికులు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఏఐటియుసి ఆందోళన నిర్వహించగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ వంట కార్మికులకు రూ. 3వేలు గౌరవ వేతనం ఇస్తామని అసెంబ్లీఓల ప్రకటించడం జరిగిందని, కానీ అది నేటికి అమలు కావడం లేదన్నారు. మరోవైపు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు తోడు విద్యార్థులకు సరిపడా మెస్ చార్జీలు పెంచని కారణంగా వంట కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెంచిన వేతనాలు అమలు చేయడంతో పాటు వంట పాత్రలు, గ్యాస్ ఉచితంగా అందించాలని కోరారు. ఏఐటియుసి రాష్ట్ర అద్యక్షుడు ఎస్.బాలరాజు మాట్లాడుతూ వంట కార్మికులకు జరుగుతున్న శ్రమదోపిడి విధానంపై పోరాటం నిర్వహించాలన్నారు. వంట కార్మికుల న్యాయమైన పోరాటానికి ఏఐటియుసి అండగా ఉంటుందని అన్నారు. ఈ మహాసభలో తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి సుగుణ, నివేదిక ప్రవేశ పెట్టగా ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునరి జ్యోతి, సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కే. బిక్షపతి, ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు తోట బిక్షపతి, యూనియన్ రాష్ట్ర నాయకులు పూసాల రమేష్, ఎస్.విజయలక్ష్మి, కుంటాల రాములు, బోయిన ప్రసాద్, ఏ.లక్ష్మణ్, జిల్లా ఏఐటియుసి, సిపిఐ నాయకులు జక్కు రాజు, మద్దెల ఎల్లేష్, ధర్మల రామ్మూర్తి, కొట్టెపాక రవి, మునిగాల బిక్షపతి, పావని, శ్రీలత, గుంటి రాజేందర్, రాము, తదితరులు పాల్గొన్నారు.






# టీచర్లపై కక్షపూరిత చర్యలను మానుకోవాలి

*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:*

అధికారులు చేసిన తప్పులకు టీచర్లలను బదిలీచేయడం సమంసజం కాదని అసోసియేషన్ ఆఫ్ కాకతీయ యూనివర్సిటి టీచర్ల సంఘం అధ్యక్ష కార్యదర్శులు టి.శ్రీనివాస్, డా.మామిడాల ఇస్తారిలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2010లో కాకతీయ యూనివర్సిటీలో వివిధ విభాగాల్లో జరిగిన సహాయ ఆచార్యుల నియామక ప్ర క్రియలో టీచర్ల తప్పిదాలు లేవని గతంలో హైకోర్టు, సుప్రీంకోర్టు వెల్లడి చేసింది. ప్రభుత్వం నియమించాల్సి న పూర్తి పాలక మండలి లేకపోవడం వలన సాంకేతిక ఇబ్బందులు తలెత్తాయని, దానితో టీచర్లను బలిచేయడం సరికాదని అన్నారు. వీసీ, రిజిస్ట్రార్‌లు కావాలనే కొందరు టీచర్లపై వ్యక్తిగత కక్షలకు పాల్పడుతూ ఇద్దరు టీచర్లను ఉద్యోగం నుండి రిలీఫ్ చేయడం సరికాదని ప్రభుత్వం చేసిన తప్పులకు టీచర్లను ఎలా బలిపశువులను చేస్తారని ప్రశ్నించారు. పూర్తి పాలకమండలి లేకుండా జరిగిన టీచర్ల నియామకాలను మళ్లి పూర్తి పాలక మండలిలో అమోదించుకోవాలని సుప్రీంకోర్టు చెప్పినా సరయిన సమయంలో పూర్తి పాలక మండలి నయమించక ఆమోదించక పోవడం టీచర్ల తప్పు కాదని, అధికారులు వహించిన నిర్లక్ష్యానికి టీచర్లను బాధ్యులు చేయవద్దని అన్నారు. ప్రభుత్వ దృష్టికి ఈ అంశాన్ని తీసుకుపోయిన కేయూ అధికారులు ప్రభుత్వం నిర్ణయం లేకుండానే టీచర్ల జీతాలు ఆపివేసి వారిని ఉద్యోగం నుండి తొలగించడం అనైతికం అని అన్నారు. త్వరలోనే టీచర్లపై వ్యక్తిగత కక్షలకు పాల్పడుతున్న అధికారుల తీరును ఖండిస్తూ వారిని కాపాడుకోవడానికి కార్యచరణను సిద్ధం చేస్తామని తెలిపారు.

# కర్రికులం మార్పులతో ప్రాంగణ నియామకాలు

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు13 ప్రభాతవార్త :*

కర్రికులం మార్పులతో ప్రాంగణ నియామకాలు .. నేటి సమాజ అవసరం అని డైరెక్టర్, సెంటర్‌ఫర్ డిస్టెన్స్ అండ్ వర్చువల్ లెర్నింగ్, సెంట్రల్ యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్, హైదరాబాద్ ఆచార్య ఎస్.జిలాని అన్నారు. విశ్వవిద్యాలయ ఆధ్వర్యంలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అధ్యక్షతన సెనెట్‌హాల్‌లో నిర్వహించిన 134వ భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి, నేషనల్ ఎడ్యుకేషన్ డే సభలో ముఖ్య అతిథిగా పాల్గొని హయ్యర్ ఎడ్యుకేషన్ ఆఫ్టర్ ఇండిపెండెన్స్ అనే అంశంపై కీలక ఉపన్యాసం చేశారు. గొప్ప విజన్ ఉన్న వ్యక్తి, భారత విద్యావ్యవస్థ రూపశిల్పి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ అన్నారు. నేటి మన అక్షరాస్యత శాతం పెరుగుదల ఆయన ముందుచూపు అని, ఎన్నో విద్యా కమిషన్‌లకు ఆయన ఆధ్యుడు అని అన్నారు. రాబోవు పదిసంవత్సరాల్లో విద్యావ్యవస్థలో ఎన్నోమార్పులు చోటుచేసుకుంటున్నాయన్నారు. నైపుణ్యాలతోనే అభివృద్ధి అన్నారు. వందశాతం విదేశీప్రత్యక్ష పెట్టుబడి వస్తుందని ప్రైవేటు, డీమ్డ్ యూనివర్శిటీలు వస్తున్నాయని వీటితో సాంప్రదాయ యూనివర్శిటీలు పోటీని ఎదుర్కోవాలని అన్నారు. బాధ్యతాయుతంగా నిధులు వినియోగించుకోవాలన్నారు. సభాధ్యక్షత వహించిన ఆచార్య పి.మల్లారెడ్డి మాట్లాడుతూ గొప్ప సెక్యులర్ వాది మౌలానా అబుల్ కలాం ఆజాద్ నేటి మన ఉన్నత విద్యాసంస్కరణలు, సంస్థలు ఆయన ముందుచూపు అన్నారు. కార్యక్రమంలో మౌలానా ఆజాద్‌సెంటర్ ఫర్ మైనార్టీస్ ఎంపవర్‌మెంట్ సంచాలకులు డాక్టర్ కనీజ్‌ఫాతిమా మాట్లాడారు. అనంతరం మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పుష్పాలతో నివాళులర్పించారు. ఆచార్య ఎస్.జిలానీని శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. కార్యక్రమంలో బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.







# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన చిఫ్‌విప్

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*



పట్టణంలోని వాయుపుత్ర కాలనీ సీసీ రోడ్డు పనులను ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పాల్గొని పనులను ప్రారంభించారు. 53, 55 డివిజన్లలో 1,49 లక్షలతో పలు సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్లు సోదా కిరణ్, జక్కుల రజిత-శ్రీను, సిరంగి సునీల్, చెన్నం మధు, అధికారులు, కాలనీ అభివృద్ధి కమిటీ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్ఎల్‌హెచ్‌పి పోస్టులకు నేడు కౌన్సిలింగ్

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*

హనుమకొండ జిల్లాలోనే 7 ఎమ్ఎల్‌హెచ్‌పి పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో ఫైనల్ మెరిట్ లీస్ట్ ఆధారంగా నేడు 14-11-2022 తేదిన ఉదయం 10గంటల నుండి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం నందు కౌన్సిలింగ్ నిర్వహించబడుతుందని ఇందుకోసం అభ్యర్థులకు ఒక పోస్టుకు ముగ్గురు చొప్పున(1:3) ఎస్ఎంఎస్ ఫోను ద్వారా సమాచారం అందించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు ఒక ప్రకటనలో తెలిపారు. కావున సమాచారం అందించిన వారు తమ వర్జినల్ సర్టిఫికెట్స్‌తో కౌన్సిలింగ్ హాజరుకావాలన్నారు.

# తెలంగాణ డయాబెటిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మధుమేహ అవగాహన శిబిరం

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*

మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ డయాబెటిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా డయాబెటిస్, బీపీ స్క్రీనింగ్ అవగాహన శిబిరం నిర్వహించనున్నట్లు తెలంగాణ డయాబెటిస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ సాయిని వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పది ప్రధానమైన కే ంద్రాలలో కాజీపేట్ రైల్వే స్టేషన్, గోపాల్పూర్ క్రాస్ రోడ్స్, ఎర్రగట్టు గుట్ట, ములుగు రోడ్డు, హనుమకొండ చౌరస్తా, హన్మకొండ బస్టాండ్, వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్, మండి బజార్, ఎంజీఎం సర్కిల్, నక్కలగుట్ట ఎస్‌బీఐ సర్కిల్‌లో మొత్తం 2వేల పైగా సామాన్య ప్రజలకి షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు సాయిని వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ బాద్యులు డాక్టర్ సత్యనారాయణరెడ్డి, డా.శివ సుబ్రహ్మణ్యం, డా.బత్తుల శ్రీధర్, డా.జి.చం ద్రశేఖర్, డా.పవన్‌కుమార్, డా. గంజి ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీసీ ఎంపవర్‌మెంట్ కార్యాలయం ప్రారంభించిన ఆచార్య జిలానీ

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు13 ప్రభాతవార్త :*

విశ్వవిద్యాలయ ఆడిటోరియం ప్రాంగణంలో మౌలానా ఆజాద్ సెంటర్ ఫర్ మైనార్టీసీ ఎంపవర్‌మెంట్ కార్యాలయాన్ని డైరెక్టర్, సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ వర్చువల్ లెర్నింగ్, సెంట్రల్ యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్, హైదరాబాద్ ఆచార్య ఎస్.జిలానీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోసెంటర్ సంచాలకులు డాక్టర్ కనీజ్ ఫాతిమా, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడినడ, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

## నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్



గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 12వ డివిజన్ 2వ డాక్టర్ కాలనీలోని బాలాజీ నగర్ వెల్ఫేర్ సొసైటీ శ్రీ వరద వెంకటేశ్వర స్వామి భక్తమండలి సొసైటీలు ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులు మంత్రి వెంకటరమణ, సురేష్ కుమార్, కార్యదర్శులు సంతోష్ కుమార్, కిషన్ రావు, ట్రెజరర్‌లు జనార్ధన్, సోమనాధ శర్మ, ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి వారిని శాలువాలతో సన్మానించిన బిజేపీ రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు తాబేటీ వెంకట్ గౌడ్, కందిమల్ల మహేష్, సొసైటీ నూతన కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో స్టూడియోను ప్రారంభించిన తూర్పు ఎమ్మెల్యే

పోచమ్మమైదాన్, నవంబర్ 13, ప్రభాతవార్త



గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని కొత్తవాడలో నూతనంగా ఏర్పాటు చేసి స్నేహ డిజిటల్ ఫోటో స్టూడియోను వైభవంగా ప్రారంభించిన స్నేహశీలి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు సురేష్ కుమార్ జోషి, కావటి కవిత, పీఏసీఎస్ చైర్మన్ మావురపు గీత విజయభాస్కర్ రెడ్డి, డివిజన్ల అధ్యక్షులు బొల్లు సతీష్, కంచర్ల శివ, ముఖ్య నాయకులు, కార్యకర్తలు యూత్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూం ఇండ్ల పత్రాలపై క్లారిటీ లేదు

నడికూడ,ప్రభాతవార్త:

మండల కేంద్రంలో రోడ్డు విస్తీర్ణంలో ఇండ్లు కోల్పోతున్న కొందరి భాదితులకు ఇచ్చిన డబుల్ బెడ్రూం ఇండ్ల పత్రాలపై ఇంత వరకు క్లారిటీ లేదని బాదితులు వాపోతున్నారు.ఎమ్మెల్యే చేతుల మీదుగా బాదితులకు ప్రొసీడింగ్ కాపీలు అందజేయడం జరిగింది.కాని ఇంత వరకు అధికారులు గాని నాయకులు గాని దీనిపై క్లారిటి ఇవ్వలేదు.పత్రాలు ఇచ్చి 6 నెలలు అవుతున్నా ఇండ్లు కట్టుకోవాలనే ఆదేశాలు లేకపోవడంతో బిల్లులు వస్తాయో రావోననే ఆందోళనలో భాదితులు ఉన్నారు.పక్క మండలంలో రోడ్డు విస్తీర్ణంలో భాదితులు కట్టుకున్న ఇండ్లకు 3 సంవత్సరలైనా బిల్లులు రాలేదనే వార్త నడికూడలో బాదితుల అనుమానానికి దారి తీస్తుంది.డబుల్ బెడ్రూం పత్రాలపై నాయకులు క్లారిటి ఇవ్వాలని వారు కోరుతున్నారు.

# సుస్థిర ప్రభుత్వం బిజెపిది సమర్ధ ప్రధాని నరేంద్రమోడి

**-తెలంగాణ రాష్ట్రాన్ని కేసిఆర్ జాగిరిగా పాలన**

**- కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి**

**- మాజీ ఎమ్మెల్యే రేవూరి**

నల్లబెల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త

దేశంలో యువతకు ఉపాధి కల్పన వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూ రైతు పక్షపాతిగా వ్యవహరిస్తున్న సుస్థిర ప్రభుత్వం బిజెపిదని ఇందులో భాగంగా సమర్ధ ప్రధాని నరేంద్రమోడి అని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం బిజెపి మండల అధ్యక్షుడు రేవూరి నర్సింహారెడ్డి అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రేవూరి మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 50వేల కోట్ల అప్పుతో ఉంటే ప్రస్తుతం కుటుంబ పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి కేసిఆర్, టిఆర్ఎస్ ప్రభుత్వం ఐదు లక్షల కోట్ల అప్పుల్లోకి తీసుకెళ్లి తెలంగాణ రాష్ట్రాన్ని కేసిఆర్ కుటుంబ జాగిరిగా పరిపాలిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం రామగుండం ఎరువుల ఫ్యాక్టరిని దేశ ప్రధాని నరేంద్రమోడి సగౌరవంగా ప్రారంభించి ఇక్కడి రైతంగానికి ఉత్పత్తిలో 50 శాతాన్ని అందించే విధంగా పునరుద్దరణ చేస్తే ఈ మంచి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కేసిఆర్ స్వాగతించాల్సి ందిపోయి వ్యక్తిగత దూషణలకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. ఓ పక్క కేంద్రం నుంచి వచ్చే నిధులను దారి మల్లిస్తూ వైకుంఠ దామాలు, పల్లె ప్రకృతి వనాలు, మిషన్ భగీరథ పనుల పేరుతో చేసినప్పటిక నాసీరకంగా ప్రాజెక్టులు నిర్మాణం చేసి కేసిఆ ర్ కుటుంబ సభ్యుల జేబులు నింపుకున్నారని ఆయన దుయ్యబట్టారు. ఎరువుల ప్యాక్టరిని జాతికి అంఖితం చేసిన ప్రధాని నరేంద్రమోడి 1500ల రూపాయలతో తయారయ్యే ఒక యూరియా బస్తాకు కేవలం 268 రూపాయలకు రైతులకు అందించి మిగతా 1232 రూపాయలు సబ్సిడిని అందించి రైతు పక్షపాతిగా బిజెపి ప్రభుత్వం ఉంటుందని నిరూపించాడన్నారు. ఏదైమైనప్పటికి ప్రజలను ముఖ్యమంత్రి కేసిఆర్ మాయాజాలం లాంటి మాటలతో బురిడి కొట్టించే ప్రయత్నం చేస్తుంటే ప్రజలు గమణిస్తున్నారని రాభోయే రోజుల్లో టిఆర్ఎస్ పార్టీకి ప్రజలే చరమ గీతం పాడుతారని ఆయన పేర్కొన్నారు. అనంతరం రాభోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కార్యకర్తలను సమాయుక్తం చేసే సూచనలను ఆయన చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మండల ఇన్‌చార్జి రేసు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు బొట్ల పవన్, వల్లె రమేష్, ఉపాధ్యక్షులు మామిండ్ల ఐలయ్య, వేముల రాజు, ఓబీసీ మండల అధ్యక్షులు కక్కెర్ల చిన్న సమ్మయ్య, నాయకులు సాయికిరణ్, కర్ణాకర్, రఫిపాషా, వెంకటేశ్వర్లు, ప్రవీణ్, కుమారస్వామి, ప్రణిత్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థి ఉన్నత శిఖరాలకు ఎదగడమే ఉపాధ్యాయునికి పెద్ద బహుమతి

నల్లబెల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త

ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజంలో సుస్థిర స్థానం కల్పించుకోవడమే ఉపాధ్యాయునికి పెద్ద బహుమతి అని విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు ఎండి సర్వర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలలో 2000-2001వ సంవత్సరంలో విద్యనభ్యాసించిన సుమారు వంద మంది పూర్వ విద్యార్థులు సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న అప్పటి ప్రధానోపాధ్యాయుడు సర్వర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ప్రతి వ్యక్తి క్రమశిక్షణ అలవర్చుకొని విద్యపై పట్టు సాధించడంతో పాటు ఎదుటి వారి పట్ల సేవా గుణాన్ని అలవర్చుకున్నప్పుడే ఆ విద్యార్థికి మంచి గుర్తింపు లభిస్తుందని ఆయన సూచించారు. అనంతరం విద్యార్థులు తమకు తాము ఏయే రంగాల్లో రాణిస్తున్నారో ఒకరికొకరు పరిచయం చేసుకొని నాటి ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ఆత్మీయ పలకరింపుతో పండుగ వాతావరణాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానికుడు హుస్నాబాద్ సీఐ ఎర్రల కిరణ్, శ్రీనివాస్, సంతోష్, సురేష్, క్రాంతికుమార్, రమేష్, రాజు, దినేష్, కుమార్‌తో పాటు వంద మంది విద్యార్థులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో గొల్ల కురుమల సొసైటిని ఏర్పాటు చేయాలి

చెన్నారావుపేట, నవంబర్ 13, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో జీవాలపై ఆధారపడి ఉన్న గొల్ల కురుములను ప్రభుత్వం గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం సొసైటిలు ఏర్పాటు చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి పరికి మధూకర్ అన్నారు. ఈ మేరకు మండలంలోని అమీనాబాద్, పాపయ్యపేట, బోజర్వు గ్రామాల్లో ఆదివారం సందర్శించి గొల్లకురుమలతో సమావేశం అయ్యారు. ఈ నెల 15న చేపట్టబోయే మండల సదస్సును విజయవంతం చేయాలంటూ వారు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ తరతరాలుగా గొల్ల కురుమలు తమ కులవృత్తిని నమ్ముకొని జీవిస్తున్నారన్నారు. అలాంటి వారి సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక సొసైటిలు తీసుకురావాలన్నారు. అలాగే మునుగోడు నియోజకవర్గంలో చేపట్టిన విధంగానే గొల్ల కురుమలకు నగదు బదిలీ పథకాన్ని వర్తింప చేయాలన్నారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని సభ్యులుగా చేర్చుకోవాలని 50 సంవత్సరాలు పైబడిన వారికి ప్రభుత్వం పెన్షన్ మంజూరి చేయాలన్నారు. కాగా మండల స్థాయిలో చేపట్టే ఈ సదస్సుకు గొల్ల కురుమలు అధిక సంఖ్యలో తరళిరావాలన్నారు. జక్క వెంకటేశ్వర్లు, బండి మల్లయ్య, పిండి బిక్షపతి, కదారి వీరయ్య, మండల రవి, చెరబోయిన కొమురయ్య, రమేష్, బండి దూదయ్య, నూకల సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.



## వివాహ మహోత్సవంలో పాల్గొన్న ఎండీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

గ్రేటర్ వరంగల్ మహానగరంలోని ఓ ప్రైవేట్ హాల్‌లో ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లా మున్నూరు కాపు డెవలప్‌మెంట్ ఫోరం రాష్ట్ర నాయకులు పోశాల సుమన్ పటేల్ సోదరుడు సునీల్ జ్యోతిల వివాహ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి ముఖ్యఅతిథులుగా మున్నూరు కాపు డెవలప్‌మెంట్‌ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎడ్ల రవికుమార్ పటేల్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిబాబ పటేల్ విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం పోశాల సుమన్ పటేల్ రాష్ట్ర అధ్యక్షులు ఎడ్ల రవికుమార్ పటేల్‌ను ఆత్మీయంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ నల్లాని శ్రీనివాస్ పటేల్, ఈద శ్రీనాథ్ పటేల్, శ్రీహరి పటేల్, కత్తెర శాల వేణు పటేల్, తోటనవీన పటేల్, కొండా నాగరాజు పటేల్, రాయుడు పటేల్, గురు దాస్, వినయ్‌పటేల్, వివిధ మున్నూరుకాపు సంఘం నాయకులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు జీడికల్ సీతారాముల కల్యాణోత్సవం

## కల్యాణోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

**లింగాలఘణపురం, ప్రభాతవార్త :**

భద్రాచల రామాలయం రాముడి ప్రేమకు గుర్తయితే జీడికల్ వీరాచలం ఆయన వీరత్వానికి ప్రతీతిగా భక్తులు చెప్పుకుంటారు. కార్తీకమాసంలో వచ్చే పౌర్ణమి జీడికల్‌పున్నమిగా పేరు ప్రఖ్యాతులు గడించిందంటే ఎంత ప్రాశస్త్యం కలిగిన జాతరో అర్థమవుతుంది. త్రేతాయుగంలో స్వయంభువుగా వెలసిన వీరాచల రామచంద్రస్వామి ఖమ్మంజిల్లా భద్రాచలం తరువాత రెండో భద్రాద్రిగా పేరు ప్రఖ్యాతులు పొందింది. కార్తీకమాసంలో ప్రారంభమైన జాతర నెలరోజులపాటు జరుగుతుంది. ప్రతియేటా శ్రీరామనవమితోపాటు కార్తీకమాస పునర్వసు నక్షత్రంలో సీతారాముల కల్యాణోత్సవం జరపడం ఇక్కడి విశేషం. ఈ జాతరకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి భక్తులు వస్తారు. నేడు సోమవారం జరిగే జీడికల్ వీరాచల శ్రీసీతారామచంద్రస్వామి కల్యాణోత్సవానికి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ప్రభుత్వం తరుపున ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పణ చేస్తుండగా ప్రత్యేక ఆహ్వానితులుగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి హాజరవుతున్నారు.

**విద్యుత్ వెలుగుల్లో ఆలయం..:**

జీడికల్ వీరాచల రామచంద్రస్వామి ఆలయం విద్యుత్ వెలుగులతో చూడముచ్చటగా ఏర్పటు చేయగా, ఈనెల 7న ప్రారంభమైన జాతర 14వ తేదీన కల్యాణోత్సవం నిర్వహించిన అనంతరం 21వరకు జాతర జరుగుతుంది. సీతారామచంద్రస్వామి కల్యాణోత్సవం సందర్భంగా ఆలయంవద్ద చలువపందిళ్లు వేసి ఏర్పాటు చేశారు. ఆలయ సిబ్బంది భక్తులకు తగిన సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్లు నిర్వహించారు.

**ఆలయం పక్కన జీడిగుండం, పాలగుండం..:**

జీడికల్ రామచంద్రస్వామి ఆలయం పక్కన జీడిగుండం, పాలగుండం అని రెండు ఉంటాయి. పూర్వకాలంలో భీమసేనుడు, చంద్రసేనుడు అనే ఇద్దరు రాజుల యుద్ధంలో చంద్రసేనుడు వీరమరణం పొందుతాడు. అతడి కవల పిల్లలైన బాలచంద్రుడు, బాలచంద్రికలు వేర్వేరుగా ఇతర ప్రాంతాల్లో పెరిగి పెద్దవుతారు. స్వయంవరంలో వీరు ఇద్దరూకూడా అన్నాచెల్లెలు అని తెలియక వివాహం చేసుకోవడంతో ఒక్కసారిగా వీరి శరీరాలు నల్లబడిపోయాయి. వెంటనే ఆకాశగంగ పలుకుతూ 101పుణ్యక్షేత్రాలను దర్శించుకోవాలని చెప్పడంతో వీరిద్దరు పాపవిమోచన ఆలయాలన్నీ దర్శించుకుని చివరగా జీడికల్‌లోని జీడిగుండం, పాలగుండంలో స్నానాలు చేయగా శరీరాలు యధావిధిగా మారుతాయి. ఇలా ఇక్కడే పాపవిమోచనం జరిగిందని ప్రతీతి. భక్తులు ఈ గుండాల్లో స్నానాలు చేస్తే పాపాలు పోతాయని నమ్మకం.

**ఆలయ చరిత్ర..:**

త్రేతాయుగంలో వీరుడు, భద్రుడు ఇద్దరు మునీశ్వరుల తపోనిష్టతో భద్రాచలంలో భద్రాచల రామయ్య, జీడికల్‌లో వీరాచల రామచంద్రుడిగా వెలిసినట్లు ప్రతీతి. అందుకే రెండో భద్రాద్రిగా పేరుపొందింది. రాముడు వనవాసం చేసే సమయంలో పర్ణశాలలో ఉన్న సీతమ్మకు మాయలేడి కనిపించడంతో ఆ లేడి సంహారానికి రాముడు అక్కడి నుంచి బయలుదేరి వెంటాడుతూ వేటాడుతూ జీడికల్ సమీపంలోని లేడిబండ వద్ద సంహరించినట్లుగా చెబుతారు. ఇప్పటికీ అక్కడ శ్రీరామచంద్రుడు లేడీ సంహారం అనంతరం సంధ్యావందనం కోసం తన బొటనవేలిని నొక్కగా బండపై ఏర్పడిన గుంతలో నీరు వచినచందని ప్రతీతి. ఇప్పటివరకు దాన్ని లేడిబండగా పిలుస్తారు. సంధ్యావందనం అనంతరం వీరుడి ఘోర తపస్సుతో రామనామ జపం వినిపించడంతో అటుగా అడుగులు వేస్తూ రాగా కొద్దిదూరంలో వీరుడు తపస్సును చూసి మెచ్చుకుని ఏం కావాలని కోరుకోమనగా సూర్యచంద్రాదులు ఉన్నంతవరకు నీ సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని వేడుకోగా అక్కడే స్వయంభూవుగా వెలిసినట్లు చెబుతారు.

**కళ్యాణోత్సవానికి ఏర్పాట్లు పూర్తి..:**

ఈనెల 14న(సోమవారం) జరిగే సీతారాముల కల్యాణోత్సవానికి ఏర్పాట్లు పూర్తిచేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా తగిన వసతులు ఏర్పాట్లు చేశారు. కల్యాణంలో పాల్గొనే దంపతులు రూ.2116లు చెల్లించి రశీదు తీసుకుని కల్యాణం జరిపించే అవకాశం పొందవచ్చునని ఆలయ ఈవో శేషుభారతి తెలిపారు. కళ్యాణోత్సవ కార్యక్రమ ఏర్పాట్లలో రేనోవేషన్ కమిటీ సభ్యులు చైర్మన్ స్థానిక మధు, సభ్యులు కొండబోయిన లక్ష్మయ్య, బొల్లంపల్లి వెంకటేశ్వర్లు, జిల్లెల వెంకటరెడినడ, కాటం రాజశేఖర్, పి.సొక్కమ్మ, కారంపురి శ్రీనివాస్, కొండబోయిన శ్రీశైలం, కె.రాజశేఖర్‌రెడ్డి కొత్తకొండ గోవర్ధన్, దడిగె ఐలయ్య, అర్చకులు, ఆలయ సిబ్బంది ఉన్నారు.





# ఏయ్ ఏం మాట్లాడుతున్నావ్..!

## ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌పై ఎమ్మెల్యే ముత్తిరెడ్డి ఆగ్రహం



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ఏయ్ ఏం మాట్లాడుతున్నావ్ అంటూ జనగామ ఫారెస్ట్‌రేంజ్ ఆఫీసర్‌పై స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. బచ్చన్నపేట మండలంలోని చిన్నరాంచర్ల గ్రామంలో ఆదివారం రూ.25లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనం భూమిపూజతోపాటు శంకుస్థాపన శిలాఫలకం ఆవిష్కరించారు. అనంతరం గ్రామస్తులతో జరిగిన సమావేశంలో గ్రామంలోకి కొండెంగ వస్తుందని గత కొంతకాలంగా ఇబ్బంది పడుతున్నామని ఎమ్మెల్యేకు వారు తెలుపగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌కు ఫోన్‌చేసి మాట్లాడారు. కొండెంగ గురించి అడగకుండా చిరుతపులి వస్తే ఏం చేస్తారని రేంజ్ ఆఫీసర్‌ను అడిగారు. దానికి ప్రతీగా ఆయన కొండెంగ సమస్య గురించి ఇదివరకే గ్రామస్తులకు చెప్పానని చెప్పడంతో ఎమ్మెల్యే అసహనానికి లోనయ్యారు. నేను అడిగింది కొండెంగ గురించి కాదు.. చిరుతపులి గురించి అని అన్నారు. నేను తెలుగులో అడుగుతుంటే నువ్వు ఇంగ్లీషులో సమాధానం చెబుతున్నావా అంటూ అనడంతో రేంజ్ ఆఫీసర్ అసహనానికి గురయ్యారు. మీరు రెస్పెక్ట్ ఇస్తే నేను ఇస్తా అంటూ బదులిచ్చారు. ఇదే క్రమంలో ఏం చేస్తావో చేసుకో అని ఎమ్మెల్యేను అనడంతో ఆగ్రహానికి లోనైన ముత్తిరెడ్డి ఫోన్ పెట్టేయ్ అని విసుక్కోగా పెట్టెయ్ అంటూ రేంజర్ సమాధానం ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎవరూ తగ్గకుండా నువ్వెంత అంటే నువ్వెంత అన్నట్లుగా మాట్లాడుకోవడంతో ప్రజలు ఆశ్చర్యపోయారు. ఈ విషయమై ఒక ప్రజాప్రతినిధితో దురుసుగా మాట్లాడారని ప్రజల సమక్షంలోనే ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి జిల్లా కలెక్టర్ శివలింగయ్య, డీఎఫ్ఓ వసంతకు ఫిర్యాదు చేశారు.

# కుల వృత్తులకు చేయూతే(ది)?

## దయనీయంగా విశ్వబ్రాహ్మణుల జీవనం

## ప్రభుత్వ అపన్నహస్తం కోసం ఎదురుచూపులు

**నెల్లికుదురు,నవంబర్ 13,ప్రభాతవార్త**

రైతులు దేశానికి వెన్నెముక,రైతులు నివసించేది పల్లెల్లో ఎక్కువశాతం, పట్టణాల్లో తక్కువశాతం నివసిస్తారు.'రైతు' అంటే వ్యవసాయ దారుడు, దేశానికి ఆహారం పెట్టగలిగిన వాడు రైతు.దేశ జనాభలో అధికశాతం వ్యవసాయదారులే.వీరు ప్రకృతి కరుణాకటాక్షం మీద ఆదారపడి జీవిస్తునా న్నరు. ఇలా రైతుల మీద ఆదారపడి అనేక కులవృత్తి ఉన్నారు. నిజానికి రైతులు మరియు కులవృత్తి పనివారు ఒకరిమీద,ఒకరు ఆదారపడి ఉన్నారు. ఆఇద్దరి బాందవ్యం ఎంతగా పెనవేసుకుని పోయిందంటే ఒకరు లేనిదే మరొకరు లేరనే విధంగా ఉండేది.ఇదంతా గతం...భూమినినమ్ముకుని ప్రకృతిమీద ఆధారపడి వర్షాలు లేక వారి జీవన విధానం విచ్ఛిన్నమైనది. రైతులను అంటిపెట్టుకుని ఉన్న కుల వృత్తి పనివారి జీవిన విధానం కూడ విచ్ఛిన్నమైనది.వండ్రంగులు(విశ్వబ్రాహ్మణులు)కేవలం రైతులకు కావల్సి న పరికరాలను,పనిముట్లను తయారుచేసి ఇవ్వడమే కాకు ండా వివిద రకాల నూతన పరికరాలతో రైతులకు సౌలబ్యవంతమైన పనులకు సహకరించేవారు.ఇదంతా ఒకప్పటి సంగతి,కానీ రానురాను ఆదునిక ప్రపంచంలో ఇనుముతో కూడిన అనేక అత్యాధునిక పరికరాలు రావడంతో కర్రపని ప్రాముఖ్య ం క్రమేనా తగ్గిపోవడంతో పల్లెల్లో విశ్వబ్రాహ్మణుల జీవనం కడు దయనీయంగా తయాదరైంది ఇదంతా ఇప్పుడు జరుగుతున్న విధానం. పూర్వకాలం నుండి ఇప్పటి వరకు కులవృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న వారిలో విశ్వబ్రాహ్మణులు ఒక్కరు.వీరు పూర్వం సమాజంలో ప్రత్యేకమైన గౌరవ మర్యాధలు పొందేవారు. వీరు తమ కులవృత్తులతో ఇండ్లకు సంబందించిన వస్తువులతోపాటు రైతులకు కావల్సిన వ్యవసాయ పనిముట్లను తయారుచేసి అందిస్తు ఉండేవారు.ఈ క్రమంలో అప్పటి పరిస్థితుల్లో ప్రతిరోజు పనులు దొరకడం మూలంగా దర్జాగా బతుకుదెరువు సాగిస్తుండేవారు.కానీ నేడు రెడిమెడ్ వస్తువులు మార్కేట్‌లోకి రావడంతోపాటు,రోజురోజుకు పెరుగుతున్న యాంత్రీకరణతో వండ్రంగులకు ఉపాధి కరువైంది.ఇది ఇలా ఉంటే మరొపక్క గ్రామాల్లో కొద్దోగొప్పో ఉపాధిపొందుతున్నా నూతన ఆటవిశాఖ చట్టలతో ఇబ్బందులకు గురౌతున్నట్లు విశ్వబ్రహ్మణులు వాపోతున్నారు. వండ్రంగులు వివిద రకాల కలుపతో కూడిన వివిద రకాలుగా తమతమ నైపుణ్యాలను రంగరిచ్చి వివిద వస్తువులను తయారుచేస్తారు. వీటిల్లో ముఖ్యంగా గృహాలకు సంబందించిన తలుపులు కిటికీలు, వీది గుమ్మాలు,ఇండ్లపైకప్పులు,డైనింగ్ టెబుల్లు,హాయిగా కూర్చోడానికి సోఫాసెట్లు,మంచాలలతోపాటు రైతులకు సంబందించి నాగళ్ళు,ఎడ్లబండ్లు వంటివి తయారుచేసి తద్వార ఉపాధిపొందటం వీరి ప్రత్యేకత.

**మారిన నాగరికతతో విశ్వబ్రాహ్మణుల మనుగడకు ముప్పు :**

నేడు ఉరుకలు వేస్తున్న హైటెక్ నాగరితతో కర్రకు బదులుగా ఫైబర్,ఇనుమును వాడుతూ విప్లవాత్మకమైన నాగరికతతో వివిద రకాల యంత్రాలు అందుబాటులోకి రావడంతో నేడు మార్కెట్‌లోకి అప్పుడికప్పుడే కొనుగోలు చేసుకునే విధంగా ఫైబర్‌తో వివిద డిజైన్లతో కూడిన తలుపులు,కిటికీలు,డైనింగ్‌టెబుల్,కుర్చీలు అందుబాటులోకి రావడంతో ప్రజలు వాటివైపే మొగ్గుచూపుతున్నారు.దీనితో కులవృత్తులను నమ్ముకున్న వండ్రంగులకు ఉపాధి కరువైంది.మండలంలో వెల్లమీద లెక్కింపు చేయగలిగిన కొద్దిపాటి కుటుంబాలే ఉన్నప్పటికి అందరి పరిస్థితి ఇదే విదంగా ఉండటం గమనార్హం.

**నూతన చట్టాలతో ఇబ్బందులు :**

మండలంలో ఉన్న వండ్రంగులు కుటుంబ పోషణ కోసం అడపాదడపా కొద్దిగొప్ప పనులు చేసుకుంటున్నప్పటికి,ఇటీవల ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన ఆటవిచట్టాలతో ఇబ్బందులకు పడ్తున్నారనేది సత్యం.మరోపక్క ఆటవీశాఖ అధికారుల వేధింపులు గురిచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం కఠినచట్టాలను అమలు పరుస్తూ తమపొట్టలను కొట్టొందని కోరుకుంటున్నారు.

**పల్లెల నుండి పట్టణాల వైపు వండ్రంగుల వలసలు :**

గ్రామాల్లో తమతమ కుటుంబాలను పోషించుకోవడానికి సరైన ఉపాధి లేకపోవగడంతో పట్టణాలకు వలసలు పోతున్నట్లు విశ్వబ్రాహ్మణులు తెలుపుతన్నారు.గతంలో వండ్రంగులు లేనిది రైతులు వ్యవసాయ పనులు మొదలుపెట్టేవారు కాదు,నాడు రైతులు తమతమ వ్యవసాయ పరికరాలను



వండ్రంగుల వద్ద తయారుచేయించుకోవడం కోస ం రైతులు వండ్రంగుల ఇంటివద్ద బిజీబిజీగా ఉండేవారు. నేడు రెడిమెడ్‌గా ఇనుముతో తయారైన ఇనుపగొర్రు, నాగలి,ఎడ్లబండి ఇలా అన్ని రకాల పరికరాలు వండ్రంగుల అవసరం లేకుండానే రైతులకు అందుతున్నాయి. నాటి వండ్రంగుల వద్ద ఉన్న రైతుల సందడి నేడు కన్పించడం లేదు.ఈ క్రమంలో కుటుంబాలను సాదుకోలేక దీనస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.మొదటి నుండి కలవృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న తమను ప్రభుత్వం ఆదుకోవాలని,చేపల పంపిణీ,గొర్రెల పంపిణీ,బర్రెల పంపిణీ మాదిరిగాను విశ్వబ్రాహ్మణుల వృత్తివారికి ఆదునిక పనిముట్లు,ఆదునిక యంత్రాలను ప్రభుత్వం ఉచితంగా అందించి విశ్వబ్రాహ్మణులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

**ప్రభుత్వం విశ్వబ్రాహ్మణులను ఆదుకోవాలి : విశ్వబ్రాహ్మణసంఘం మహా-బాద్ జిల్లా ఉపాధ్యక్షులు పత్తిపాక తిరుపతాచారీ**

విశ్వబ్రాహ ్మణులుగా మేము కర్రపనినే నమ్ముకుని తమతమ కుటుంబాలను సాదుకుంటున్నాము. ప్రస్తుత ఫైబర్‌తో చేసిన కుర్చీలు,టెబుల్ ఇలా ప్రతి ఒక్కటి వస్తుండటంతో ప్రజలకు అటువైపే మక్కువ చూపుతున్నారు. అందువలన ఇప్పుడు కర్రపనులు చేయించుకునే వారు తగ్గిపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది. దీనికితోడు తమవద్ద అదునిక డిజైన్లు చేయటానికి తగిన సామార్ద్యం మావద్ద ఉన్న పనిముట్లు లేకపోవడంతో ఫైబర్‌కు దీటుగా రాణించలేకపోతున్నారు. ప్రభుత్వం విశ్వ బ్రాహ్మణులను ప్రోత్సహించేందుకు ఆదునిక పనిముట్లు,ఆదునిక యంత్రాలను



# కేపీఎల్ సీజన్ 2 కబడ్డీ పోటీలు

### క్రీడాకారుడికి నిరంతర సాధన అవసరం : తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ ఉపాధ్యక్షులు అజీజ్ ఖాన్

### గెలుపు ఓటమితో కాదు క్రీడా స్ఫూర్తితో ఆడాలి : సీఐ శ్రీనివాస్



**భీమదేవరపల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త**

మండల కబడ్డీ అసోసియేషన్ కేపీఎల్ సీజన్ 2 కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఆదివారం భీమదేవరపల్లి మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మాచర్ల కుమారస్వామి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కేపీఎల్ సీజన్ 2 కబడ్డీ పోటీలకు తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు అజీజ్ ఖాన్ ఎల్కతుర్తి సీఐ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కబడ్డీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు క్రమశిక్షణతో క్రీడా స్ఫూర్తితో నిరంతర సాధనతో కలిగి ఉంటే మండల జిల్లా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. సీఐ మాట్లాడుతూ క్రీడలు గెలుపు ఓటములతో సంబంధం లేకుండా క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో సంతోషంగా ఆడాలన్నారు. మండల కబడ్డీ అసోసియేషన్ సభ్యులు అతిథులను శాలువాతో సత్కరించారు. అనంతరం ఆర్గనైజర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ హన్మకొండ వరంగల్ జిల్లాల 8 జట్లు పాల్గొన్నారని కేపీఎల్ పోటీలు 14 వారాలు క్రీడల్లో భాగంగా నాల్గవ కేపీఎల్ సీజన్ 2 కబడ్డీ పోటీలు భీమదేవరపల్లి మండల కబడ్డీ అసోసియేషన్ నిర్వహించడం వల్ల ఈ ప్రాంత క్రీడాకారులను క్రీడా స్ఫూర్తితో ఉత్సాహపరిచి కబడ్డీ పోటీల్లో పాల్గొనటానికి దోహదం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సాతూరి స్వాతి నాగరాజ్ కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ సారంగపాణి కబడ్డీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఎస్ రవీందర్ ఎం. కరుణాకర్ శ్రీనివాస్ వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ సోది రామకృష్ణ సెక్రటరీ అబ్దుల్లా ఖాన్ సీనియర్ కబడ్డీ క్రీడాకారులు గాజుల వెంకటేశ్వర్లు మార్పాటి రవీందర్ రెడ్డి, డబ్బా శంకర్ టీచర్ శ్రీనివాస్ 20 మంది అఫీషియల్స్ 120 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

వరంగల్ వార్త

# బిఎన్ఆర్‌కెఎస్ గ్రామ కవిటీ ఎన్నిక

### రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేములకొండ సంపత్



**మామునూర్ నవంబర్ 13ప్రభాతవార్త:**

భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం వరంగల్ జిల్లా కన్వీనర్ చిలువేరు రాజేందర్ సమక్షంలో ఏర్పాటు చేసిన ఊకల్ గ్రామ నూతన కమిటీ సమావేశానికి రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేములకొండ సంపత్ ముక్యఅతిధిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం బిఎన్ఆర్‌కెఎస్ అండగా ఉంటుందని సంపత్ అన్నారు. అలాగే గ్రామ కమిటీలు కూడా కార్మికుల ఐక్యత ను బలపరుస్తుంధని తెలిపారు. అనంతరం బిఎన్ఆర్‌కెఎస్ గ్రామ నూతన కమిటీ అధ్యక్షుడు గా బోనాల కొమురయ్య, ఉపాధ్యాక్షుడి గా లక్క సారంగం, ప్రధాన కార్యదర్శిగా ఇప్ప శ్రీను, కోశాధికారి మండల బిక్షపతి, ప్రచార కార్యదర్శి బోనాల మహేందర్ కమిటీకి కావాల్సిన సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కృష్ణ,జూవేద్ కార్మకులు పాల్గొన్నారు.

# అబివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యేలు

**హన్‌పర్తి నవంబర్13 ప్రభాతవార్త:**

గ్రేటర్ వరంగల్ 53,55 డివిజన్ల పరిదిలో సుమారు కోటి అరవై లక్షల వ్యయంతో చేపట్టిన పనులను పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ బాస్కర్. వర్దన్న పేట ఎమ్మెల్యే అరూరి రమేష్ లు కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ భీమారం ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న కోరిక నెరవేరిందని అతి త్వరలో కాలనీలవారిగా డీసిఆర్ సిద్దంగా చేస్తున్నామని తెలిపారు. కాలని వాసులు స్థానిక నాయకుల సహాయంతో అన్ని కాలనీలు అభివృద్ధి చేందుతాయని నియోజక వర్గ అబివృద్ధికి కట్టుబడి ఉన్నామని తనలను నమ్మిన ప్రజలకు అన్నివేల అండగా ఉంటామని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికోసం ప్రజాసంక్షోమం కోసం ప్రభుత్వానికి ప్రజల అండగా సహాయ సహాకారాలు



అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు, ఆయా డివిజన్ల నాయకులు, కార్యకర్తలు కాలనీ వాసులు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే నేర నియంత్రణ సాధ్యం

### వరంగల్ ఫోలీస్ కమీషనర్ డా.తరుణ్ జోషి... వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్



**వరంగల్ క్రైం నవంబర్13 ప్రభాతవార్త:**

ప్రజలు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండడంతోనే సైబర్ నేరాలు నియంత్రణ సాధ్యమని వరంగల్ ఫోలీస్ కమీషనర్ డా.తరుణ్ జోషి యువతకు సూచించారు. కమీషనరేట్ పరిదిలో సైబర్ నేరాల నియంత్రనలో బాగంగా వర్ధన్నపేట డివిజన్ ఫోలీసులు, అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ సహాకారంతో యువతకు 5కే రన్ పరుగును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫోలీస్ కమీషనర్ డా.తరుణ్ జోషి, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిదులుగా పాల్గొన్నారు. స్థానిక వివేకనంద విగ్రహం నుండి ఇల్లంద గ్రామం వరకు, తిరిగి వర్ధన్నపేట పట్టణంలోని వివేకనంద విగ్రహం వరకు నిర్వహించిన 5కే రన్‌లో స్థానిక యువతతో పాటు ఇతర ప్రాంతతాల వాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం పరుగులో మొదటి స్థానం వచ్చిన ముగ్గరికి వారు స్పోర్ట్స్ సైకిల్లను, మరో ఐదుగురికి నగదు భహుమతిని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రోజు రోజుకి సాంకేతి పరిజ్ఞానం పెరిగిన కొద్ది అదే స్థాయిలో సైబర్ నేరగాళ్ల ప్రజల సొమ్మును దోచుకుంటున్నారని, ప్రజలు సెల్ ఫోన్లతో పాటు కంప్యూటర్ వినియోగం సమయంలో అప్రమత్తంగా ఉండాలని వినియోగదారులు తమ ఫోన్లకు అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే సంక్లిప్త సందేశాలను క్లిక్ చేయోద్దని తెలిపారు. ఒకవేళ చేసిన యెడల మీ ఫోన్ పూర్తిగా సైబర్ నేరగాల్ల చేతిలోకి వెల్లి పోతుందని మీ ఫోన్లకు వచ్చే ఓటిపిలు ఇతరులకు చెప్పోద్దని సూచించారు. ఒకవేల సైబర్ నేరానికి గురైతే తక్షణమే 1930 కు సమాచారం అందించాలని, పోగోట్టుకున్న సొమ్ము తరిగి ఇప్పించే అవకాశం ఉంటుందని అన్నారు. గతంలో తాళం వేసి ఉన్న ఇళ్లకు మాత్రము దొంగలు కన్నం వేసి దొంగతనాలకు పాల్పడే వారని. కానీ ఇపుడు ప్రజలు అవగాహన రాహిత్యంతో సెల్‌ఫోన్ ద్వారా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతున్నారని, ప్రతి ఒక్కరూ సెల్ ఫోన్ వాడకంలో అప్రమత్తంగా ఉండాలని, పోలీసులు సూచించిన సూచన మేరకు నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ జోన్ డిసిపి సీతారాం, వర్ధన్నపేట ఎసిపి శ్రీనివాసరావు, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సదన్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ అరుణ, మున్సిపలన కమీషనర్ రవిందర్, జెడ్పిటీసి బిక్షపతి, ఎంపిపి అప్పారావు, స్థానిక ఎస్సైలు రామారావు, మాధవ్, రాజాలతోపాటు స్థానిక యువతి, యువకులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల సమస్యలపై స్పందన హర్షనీయం

### నవతెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.డి అజీమ్



**వరంగల్ నవంబర్13 ప్రభాతవార్త:**

వికలాంగుల సమస్యల పట్ల రాష్ట్ర వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజ స్పందించడం హర్షనీయమని నవతెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.డి అజీమ్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల హన్మకొండ రెడ్‌క్రాస్ సంస్త వెనక ఉన్న దివ్యాంగుల వసతి గృహాన్ని కొందరు స్థానిక నాయకులు కబ్జాకు పాల్పడుతున్నారనే నేపద్యంలో వాస్తవాలు తెలుసుకోడానికి నగరానికి వచ్చిన శైలజకు కృతజ్ఞతలు తెలియజేశారు. దివ్యాంగుల వసతి గృహాన్ని కబ్జాకు గురికాకుండా కాపాడుతామని హామీ ఇచ్చారని, అదే స్థలంలో దివ్యాంగుల కమ్యూనిటీ హాల్, ట్రైనింగ్ సెంటర్, అనువైన స్పోర్ట్స్ రూములు ఏరాటు చేస్తామని తెలపడంతో పాటు వసతి గృహం సమస్యలను పరిష్కరిస్తానని హామీఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ హన్మకొండ డిడబ్ల్యూవోలు శారద, సబిత, వసతి గృహం వార్డెన్ వీరభద్రం, దివ్యాంగుల సామాజిక వేదిక వ్యవస్థాపకులు బిల్ల మహేందర్, సఖిసెంటర్ బాధ్యులు వసతి గృహం నుండి డి.శ్రీనివాస్, శ్యాం ప్రసాద్, మల్లేశ్, కీర్తి రాజు, రాజేశ్వరరావు, రాజు, యుగెందర్, విజేందర్, రాంబాబు, సంతోష్, రమేశ్, రవిందర్, సురేందర్, రవి, సుదర్శన్, ప్రసన్న, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# 5 నెలలుగా మరమ్మత్తులకు నోచుకోని ఎంపీడీఓ కార్యాలయం

### కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, పట్టింపులేని అధికారులు

**ఎల్కతుర్తి, నవంబర్ 13, ప్రభాతవార్త**

ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఉన్న ఎంపీడీఓ కార్యాలయ గోడలకు పగుళ్ళు రాగా వీటి మరమ్మత్తుల నిమిత్తం 5 నెలల క్రితం సదరు కాంట్రాక్టర్‌కు భవన మరమ్మత్తు పనులు అప్పగించడం జరిగింది. గత 5 నెలల నుంచి మరమ్మత్తుల పేరుతో వాసాల కర్రలకే పరిమితమైన క్రమంలో కాంట్రాక్టర్ మొదట కర్రలు పాతి మరమ్మత్తులు చేయకుండా పత్తాలేకుండా పోయిన సంఘటనతో 5 నెలల నుంచి ప్రజలు, ఉద్యోగస్తులు ప్రమాదం అంచున్న ఉన్న భవనంలో భయబ్రాంతులతో కాలం వెళ్లబుచ్చుతున్నామని వారు వాపోతున్నారు. కార్యాలయ భవనం మరమ్మతులు గత 5 నెలల నుంచి కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల కర్రలకే పరిమితమైన భవనాన్ని చూసి ప్రజలు ముక్కు వేలేసుకునే దుస్థితి నెలకొంది. నెలలు గడుస్తున్న నిత్యం రద్దీతో



పక్కనే ఉన్న పోలీస్‌స్టేషన్, ఎంపీడీఓ కార్యాలయాలకు వందల సంఖ్యలో వస్తున్న ప్రజలు భవన మరమ్మత్తులను చూసి ఆశ్చర్యపోతున్నారు. ఇకనైనా అధికారులు చొరవ తీసుకొని నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టర్‌తో మాట్లాడి వెంటనే భవనం మరమ్మత్తు పనులు ప్రారంభించాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

## జనగామ వార్త

# కన్నులపండువగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

*జఫర్‌గడ్, నవంబరు13 ప్రభాతవార్త :*

మండలకేంద్రంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో అంగరంగ



వైభవంగా శ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవాన్ని వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా ఆదివారం నిర్వహించారు. లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని సుప్రభాతం ప్రభోదకి సేవా కాలం ఇత్యాసనా కార్యక్రమం అనంతరం కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు అధికసంఖ్యలో హాజరై కళ్యాణోత్సవాన్ని తిలకించారు. అనంతరం లక్ష్మీనరసింహస్వామిని గరుడ వాహనంపై ఊరేగించారు.

# గీతాశ్రమ దేవాయలంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు

*జనగామ టౌన్, నవంబరు13 ప్రభాతవార్త :*

కార్తీకమాసం రెండవ ఆదివారం సందర్భంగా మన గీతాశ్రమ దేవాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆదివారం



ఘనంగా నిర్వహించారు. పూజారి రాజేశ్వర భార్గవ ఆధ్వర్యంలో జరిగిన సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమంలో 30జంటలు పాల్గొన్నారు. ఈసందర్భంగా పూజారి రాజేశ్వర భార్గవ మాట్లాడుతూ కార్తీకమాసంలో సత్యనారాయణ స్వామి వ్రతం చేయడం వల్ల సకలశుభాలు కోరికలు నెరవేరుతాయని మన వేదపురాణాలలో స్వామీజీలు వివరించారు. ఈ వ్రతం చేయడం వల్ల మంచి పాడిపంటలు అభివృద్ధి చెందుతాయని, వ్యాపారాలు జరుగుతాయని, దేశం, రాజ్యం ప్రజలు అష్టఐశ్వర్యాలు, సుఖసంతోషాలతో విరాజిల్లుతారని వివరించారు. కార్యక్రమంలో కొడిపాక బాలరాజు, ప్రభాకర్, నాగరాజు, బచ్చుబాలనారాయణ, అరుగుల శ్రీనివాస్, బెలిదె శ్రీధర్, తాళ్లపల్లి దశరథ, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

# జీపీ సిబ్బందికి దుప్పట్లు పంపిణీ

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు13 ప్రభాతవార్త :*

తెలంగాణ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు స్టేషన్‌ఘన్‌పూర్ తెరాస ఎస్సీసెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం యేసుబాబు జన్మదినం సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే రాజయ్యను మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకే అందచేసి ఎమ్మెల్యే ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం మండలంలోని శివునిపల్లి గ్రామపంచాయతీ సిబ్బందికి దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెరాస యూత్ మండల అధ్యక్షుడు గుండె మల్లేశ్, విశ్వనాథపురం గ్రామ అధ్యక్షుడు గుర్రపు నర్సింహులు, గాదెరాజు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా సీఎం కేసీఆర్‌కృషి

**-పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి**

*బచ్చన్నపేట, నవంబరు13 ప్రభాతవార్త :*

పలు గ్రామాల అభివృద్ధి ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కట్కూరు గ్రామంలో కొన్నె, చిన్నరామన్‌చర్ల గ్రామాలలో కట్కూరు గ్రామ సర్పంచ్ ముసిని సునిత, కొన్నె గ్రామసర్పంచ్ వేముల వెంకట్‌గౌడ్, చిన్నరామన్‌చర్ల గ్రామసర్పంచ్ ఖలీల్ బేగం అధ్యక్షతన ఉప ఆరోగ్యకేంద్రాలు, పంచాయతీ భవనాలకు భూమిపూజ శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా సర్పంచ్‌ల అధ్యక్షతన జరిగిన సమావేశాలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యాదగిరిరెడ్డి హాజరై మాట్లాడుతూ ఎనిమిదేళ్ల ప్రభుత్వ పాలనలో కులవృత్తులకు, రైతాంగానికి పెద్దపీట వేస్తూ అభివృద్ధి సంక్షేమ పథకాల్లో దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రంగా సీఎం కేసీఆర్ తీర్చిదిద్దడం జరిగిందన్నారు. కట్కూరులో రూ.16లక్షల నిధులతో ఆరోగ్య ఉపకేంద్రం, కొన్నె గ్రామంలోను 16లక్షల నిధులతో ఆరోగ్య ఉపకేంద్రం, చిన్నరామన్‌చర్లలో 25లక్షల ఎన్‌ఆర్‌జీఎస్‌నిదులతో నూతన గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. గ్రామ ప్రజల కోరిక మేరకు మొండికుంట నుంచి పోచన్నపేట వరకు బీటీరోడ్డు మంజూరును త్వరలో చేసి పనులు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం పంచాయతీ భవనంకు స్థలం అందచేసిన పిన్నింటి విజయ పిన్నింటి బాపురెడ్డిలను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎడవెల్లి కృష్ణారెడినడ, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడినడ, జడ్పీటీసీ భాగ్యలక్ష్మి అంజయ్య, ఎంపీపీ నాగజ్యోతి కృష్ణంరాజు, మండలపార్టీ అధ్యక్షుడు బొడిగం చంద్రారెడినడ, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దూడల కనకయ్య, కోఆప్షన్‌సభ్యులు షబ్బీర్ అహ్మద్, కట్కూరు గ్రామశాఖ అధ్యక్షులు ముసిని శ్రీశైలం, వార్డు సభ్యులు రవి, నాగభూషణం, నాయకులు, కొన్నె గ్రామంలో లక్ష్మణ్‌గౌడ్, సాగర్, చిన్నరామన్‌చర్లలో ఆజామ్, ఎంపీటీసీ గుర్రాల లలిత నర్సిరెడ్డి, బాపురెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రయ్య, మల్లారెడ్డి, జోగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు గొప్పవరం సీఎంఆర్‌ఎఫ్..

**-ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు13 ప్రభాతవార్త :*

స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రఘునాథపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన 14మంది లబ్ధిదారులకు రూ.5,04000 విలువగల సీఎం సహాయ నిధి చెక్కులను స్థానిక ఎమ్మెల్యే రాజయ్య చేతుల మీదుగా లబ్ధిదారులకు అందచేశారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎంఆర్‌ఎఫ్ పథకం ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఆపర సంజీవనిలా నిలుస్తుందన్నారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు కార్పోరేట్ ఆస్పత్రుల్లో ఖరీదైన చికిత్సకోసం సీఎం కేసీఆర్ సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ఎల్‌ఓసీ అందించి ఆదుకుంటున్నారని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం వైద్యఖర్చుల పరిమితిని రూ.2లక్షల నుంచి రూ.5లక్షలకు ఎంచడం జరిగిందని తెలిపారు. వివిధ గ్రామాలలో మెగా హెల్త్ క్యాంపులు పెట్టి సదరు హెల్త్ క్యాంపుల ద్వారా అక్కడే స్క్రీనింగ్ చేసి పుట్టుకతో వచ్చే జబ్బులుగానీ, దీర్ఘకాలిక జబ్బులు, గుండెజబ్బులను కనుగొని పెద్దపెద్ద కార్పోరేట్ ఆస్పత్రుల్లో ఖరీదైన ఆపరేషన్స్ చేయించడం కోసం అవసరమైతే ఎల్‌ఓసీ ద్వారా రూ.10లక్షల వరకు ఇస్తూ ఆరోగ్య తెలంగాణగా పునర్మించడంలో భాగంగా వైద్యసేవలు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీలు, జడ్పీటీసీలు, మండలపార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.



# పోచన్నపేట మిలినీయం బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం

*బచ్చన్నపేట, నవంబరు13 ప్రభాతవార్త :*

మండలంలోని లిమ్రా గార్డెన్‌లోను పోచన్నపేట జిల్లా ప్రజాపరిషత్ సెంకడరీ పాఠశాలలో 1999-2000 పదవతరగతి మిలీనియం బ్యాచ్ పూర్వ విద్యార్థులు సమ్మేళనం నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం 22ఏళ్ల తదుపరి అందరు ఒకేవేదికపై కలిసి ఆత్మీయత చాటుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పిలిపించుకుని పాదాభివందనం చేసి చిన్ననాటి గుర్తులను జ్ఞాపకం చేసుకున్నారు. ఈ బ్యాచ్ విద్యార్థులు ఇకపై ఎవరికి ఆపద వచ్చినా ఒకరికొకరు కొంతమేరకు సహాయ పడాలని, తోచినంత తోడ్పాటు అందించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో గురువులు డీవీఎల్‌ఎన్.మూర్తి, బాలకిషన్, లక్ష్మారెడినడ, శ్రీనివాస్, నరసింహారెడినడ, బాలరాజు, పూర్వవిద్యార్థుల కమిటీ నిర్వాహకులు పోతుగంటి సంతోష్, ఈర్ల సునీల్, నర్ర భగత్, బాలకృష్ణ, రమేష్, రాజు, నరేష్, దుర్గాప్రసాద్, భూపాల్, రమేష్, శ్రీను, బాలజ్యోతి, కోమలత, శ్రీలత, రజని, అనిత, కవిత, సుకన్య, బాలమణితోపాటు 80మంది పూర్వ విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# వికలాంగులకు అంత్యోదయ కార్డులు ఇవ్వాలి

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు13 ప్రభాతవార్త :*

మండలంలోని తాటికొండ గ్రామంలో వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి వికలాంగులతో సమావేశం నిర్వహించారు. ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన వికలాంగుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ద్వారా అందే అంత్యోదయ కార్డులకు అర్హులైన వారికి ఎంపిక చేసి వారికి కార్డులు ఇవ్వాలని వైస్‌ఎంపీపీ స్థానిక తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. అలాగే ఎవరైతే ఇల్లులేని నిరుపేద వికలాంగులను ఎంపికచేసి డబుల్ బెడ్ ఇల్లుకొరకు ఎంపికైన వారిపేర్లను స్థానిక ఎమ్మెల్యే రాజయ్య దృష్టికి తీసుకెళ్లుతానని హామీ ఇచ్చారు. వికలాంగులకు ఎటువంటి సమస్య ఉన్నా తనవద్దకు రావాలని తెలిపారు. సమావేశంలో సర్పంచ్ చల్లా ఉమాసుదీర్‌రెడినడ, 11వార్డు సభ్యుడు బర్మా రాజయ్య, ఆకారపు కుమార్, పులిగిల్ల రాజయ్య, ప్రతాపగిరి రవికుమార్, గద్దెరాములు, బుచ్చయ్య, మల్లయ్య, రాజు, సారయ్య, రామచంద్రారెడినడ, యాదలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**-బాధిత కుటుంబాలకు రూ.30వేల ఆర్థికసాయం:**

తాటికొండగ్రామంలోని పలు వార్డులలో నీల కమలమ్మ, మావురపు సాయిలు, కోల వీరస్వామి, నలిమెల వెంకటయ్య, బాణాల వెంకటయ్య, గద్దె వెంకటమ్మ అనారోగ్య కారణాలతో ఇటీవల మృతిచెందారు. ఈసందర్భంగా వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి ఆదివారం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఒక్కొక్క బాధిత కుటుంబ సభ్యులకు రూ.5వేలు అందచేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మారపాక రాములు, వార్డుసభ్యులు బోయిని ఎల్లయ్య, ఉమ్మగోని రమ, ఎడమ లావణ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.



## టిఆర్ఎస్ కొర్లకుంట గ్రామ మహిళ కమిటీ ఎన్నిక

### -గ్రామ అధ్యక్షురాలుగా బోధ పుష్పలత

*మహాముత్తారం, నవంబర్ 13, ప్రభాతవార్త*

టిఆర్ఎస్ పార్టీ మహాముత్తారం మండల గ్రామ కమిటినీ ఆదివారం ఎన్నుకున్నట్లు మండల మహిళ అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ ఛైర్పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ఆదేశాల మేరకు గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కల్వచర్ల రాజు, మండల రైతుబంధు అధ్యక్షుడు మార్క రాముగౌడ్, రాజబాబు, జైపాల్ నాయక్, లస్మయ్య, లనిల్ రెడ్డి, రూపానాయక్, వెంకటయ్య, సతీష్, నర్సయ్య, వినోద్, అంజిబాబు, రాజేష్, రామయ్య, మహేష్, సమ్మ య్య, రామయ్య, లస్మయ్య, శంకరయ్య, సదయ్య, శ్రీనివాస్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసీ నాయకపోడ్ బోర్లగూడెం గ్రామ కమిటీ ఎన్నిక

### -గ్రామ అధ్యక్షునిగా ఇనుముల శ్రీరామ్

*మహాముత్తారం, నవంబర్ 13, ప్రభాతవార్త*

ఆదివాసీ నాయకపోడ్ బోర్లగూడెం గ్రామ కమిటీని జిల్లాలోని మహాముత్తారం మండలం బోర్లగూడెం గ్రామంలో ఆదివాసీ నాయకపోడ్ కమిటీని జిల్లా అధ్యక్షుడు గొట్టం భూమయ్య, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ కండెల రాంచంద్రం ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షునిగా ఇనుముల శ్రీరామ్, ఉపాధ్యక్షునిగా భీముని అశోక్, ప్రధాన కార్యదర్శిగా అసోదుల కుమార్, సహయ కార్యదర్శిగా కాపుల అశోక్, కోశాధికారిగా ఇనుముల మహేందర్, ప్రచార కార్యదర్శిగా గంప లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులుగా డబ్బా కళ్యాణ్, గుండ్ల రాజబాబు, అసోదుల బాణేష్, ఇనుముల సమ్మయ్యచ సింగనవేణి రాజు, ఇసుముల పోచం, అసోదుల మధూకర్, నేలం బుచ్చయ్య, పెద్ది కిరణ్, లక్కీ రేవన్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇనుముల సువర్ణ మల్లేష్, మాజీ సర్పంచ్ బైరీ కొమురయ్య, నాయకపోడ్ నాయకులు ఇనుముల సమ్మయ్య, లింగయ్య, బెల్లంకొండ రాములు, రాంనేని వెంకట్రాజం తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు నారాయణ రెడ్డి చేయూత

*మహాముత్తారం, నవంబర్ 13, ప్రభాతవార్త*

మహాముత్తారం మండలంలోని మీనాజీపేట గ్రామంలో నీలాల మధూకర్ భార్య సుమలత ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయంను టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి అందజేశారు. ఈమేరకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారితో పాటు కాటారం మాజీ జెడ్పీటీసీ దుర్గం మల్లయ్య, అనిల్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## అభివృద్ధి పనులకు టెంకాయ కొట్టిన సర్పంచ్

*మహాముత్తారం, నవంబర్ 13, ప్రభాతవార్త*

మండలంలోని ములుగుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న స్మశాన వాటికలో స్నానాలకు నీటి సౌకర్యం కోసం రిగ్గుతో బోరును వేసేందకు గాను ఆదివారం సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ ప్రారంభించారు. అనేకమంది నీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో సర్పంచ్ సమస్య పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. దీంతో స్మశానవాటికలో నీటి సదుపాయం అందుబాటులోకి రానుంది.



## మత్స్యకారుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

*జఫర్గడ్, నవంబరు13 ప్రభాతవార్త :*

ఘన్పూర్ మండలకేంద్రంలోని మా గార్డెన్లో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా మత్స్యకారుల సమస్యలకోసం మత్స్యకార్మిక సంఘం ఆధ్వర్యంలో మత్స్యకారుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఘన్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నెబోయిన భిక్షపతి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో మత్స్యకారుల సదస్సు కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల సదస్సుకు మత్స్యకారులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి మునిగెల రమేష్, సంఘం నాయకులు చిరబోయిన శ్రీనివాస్, మండల అధ్యక్షులు సానబోయిన సోమనర్సయ్య, సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నాని రామస్వామి, అన్నెబోయిన సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## ఉమామహేశ్వర దేవాలయంలో అన్నదానం

*జనగామ కల్చరల్, నవంబరు13 ప్రభాతవార్త :*

జనగామ పట్టణంలోని స్థానిక గుండ్లగడ్డ ఉమామహేశ్వర స్వామి దేవాయలంలో కార్తీకమాసం సందర్భంగా ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మొదట అన్నివిఘ్నాలు తొలగిపోవాలనిఆలయ పూజారి రాజేష్ వినాయకుడికి పూజలు నిర్వహించి అనంతరం శ్రీ పార్వతీపరమేశ్వరులకు దీపం, ధూపం, నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాచం నర్సింగరావు, సుంకర్నేని రఘు, శ్రీకాంత్, పంతులు ప్రభాకర్రావు, రాజు, వినయ్, రమన్, సాయిప్రసాద్, పవన్, విగ్నేష్, చారి తదితరులు పాల్గొన్నారు.



# కాటారం వార్త

## కోడంకుమార్కు తెలుగు జాతీయ సదస్సుకు ఆహ్వానం

*జనగామ, నవంబరు13 ప్రభాతవార్త :*

జనగామ పట్టణానికి చెందిన ప్రముఖ కవి, రచయిత, సీనియర్ అధ్యాపకులు కోడం కుమారస్వామికి గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, రాష్ట్రీయ





ఉచ్చతర్ శిక్షాభియాన్, తెలంగాణ భాసా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 17, 18తేదీలలో సదస్సు జరగనుంది. బహుజన స్ఫూర్తి ప్రధాతలు తెలుగు సాహిత్య జాతీయ సదస్సులో పత్ర సమర్పణ కోసం కుమార్కు ఆహ్వానం అందింది. తెలుగు సాహిత్యంలో కవి, విమర్శకుడిగా చేస్తున్న కృషిలో భాగంగా "లోకమలహారి జీవితం-నవలా సాహిత్యం" అనే అంశం మీద తన పరిశోధన పత్రం సమరినపంచనున్నారు. కాగా, ఇటీవల పూలపరిమళం కవిత్వం కూడా ప్రచురించి సాహిత్యంలో విమర్శకుల చేత చక్కని కవిత్వంగా ప్రశంసలు పొందారు. అదేవిధంగా జనగామకు చెందిన మరోకవి ఎక్కలదేవి మోహనకృష్ణ భార్గవకు కూడా ఆహ్వానం లభించింది. కొండ లక్ష్మణ్ బాపూజీ జీవితం మీద పత్ర సమర్పణకు ఆహ్వానం లభించింది. ఈసందర్భంగా జనగామ రచయితల సంఘం కవులు పలువురు అభినందనలు తెలిపారు.

## మిత్రుని కుటుంబానికి తోటిమిత్రుల చేయూత

*స్టేషన్ఘన్పూర్, నవంబరు13 ప్రభాతవార్త :*

మండలంలోని సముద్రాల గ్రామానికిచెందిన చిలవేరు బాపురాజు అనే యువకుడు కొద్దిరోజులక్రిత ఆర్థిక ఇబ్బందులతో మృతిచెందగా 2006-07సంవత్సరానికి చెందిన 10వ తరగతి మిత్రులు, ఇంటర్మీడియట్ స్నేహితులు ఆదివారం బాపురాజు కుటుంబాన్ని పరామర్శించారు.



అదేవిధంగా బాపురాజు కుమారుల చదువుల నిమిత్తం రూ.15వేలు ఆర్థిక సాయం అందచేశారు. కార్యక్రమంలో కత్తుల రాజు, గువ్వల హరీష్, ఉల్లిర ంజిత్కుమార్, లింగానబోయిన అనిల్కుమార్, చెరిపెల్లి నాగరాజు, మహమ్మద్రశీద్, తాటికొండ నరేష్, కత్తుల కుమార్, చాతరబోయిన కుమార్, బత్తుల నాగరాజు, బత్తులరాజు, పిప్పరబోయిన సాంబరాజు, యెల్లబోయిన రాజు, కొత్తకొండ అజయ్, వీరగోని సంతోష్, తాడూరి అనిల్, భాస్కుల యెల్లస్వామి, భాస్కుల ఐలేష్, కృష్ణ, దిలీప్, కుమార్ పాల్గొన్నారు.

## పార్టీ అభివృద్ధికిప్రతీ ఒక్కరూ పనిచేయాలి

*పాలకుర్తి, నవంబరు13 ప్రభాతవార్త :*

టీఆర్ఎస్పార్టీ అభివృద్ధికి ప్రతీ ఒక్కరు పనిచేయాలని తెరస మండలపార్టీ అధ్యక్షుడు పి.నవీన్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని బమ్మెర గ్రామంలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి దయాకర్రావు ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాడని బమ్మెర గ్రామాన్ని 13కోట్లతో అభివృద్ధి చేస్తున్న ఘనత మంత్రి దయాకర్రావుకే దక్కిందన్నారు. పార్టీ అంటే ఒక నిబద్ధత కలిగిన పార్టీ అందరూ పార్టీకి కట్టుబడి దయన్నకు సైనికుడిలా ఉండాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శారద శంకరయ్య, మండలపార్టీ కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, సొసైటీ డైరెక్టర్ దండబోయిన నాగమల్లు, నాయకులు గోపాల్,గోపి, శివరాత్రి సుధాకర్, యాకయ్య, వెంకటచారి, సత్యనారాయణ పాల్గొన్నారు.

జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## జిఎంఆర్ ట్రస్టుకు జాతీయ సేవా రత్న అవార్డు

*భూపాలపల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త*

జిఎంఆర్ ట్రస్ట్‌కు జాతీయ సేవా రత్న అవార్డును 2022 అందించిన రాజ్యసభ ఎంపి డా.హనుమంతయ్య అందజేసినట్లు తెలిపారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర



జ్యోతి ఆధ్వర్యంలో నడుస్తున్న ట్రస్ట్‌కు జనరల్ సెక్రటరీగా గౌతమ్ రెడ్డికి జాతీయ సేవారత్న అవార్డును ప్రకటించినట్లు పేర్కొన్నారు. ఈఅవార్డును గండ్ర గౌతం రెడ్డి ప్రతినిధిగా వచ్చిన బుర్ర రమేష్‌కి అందించడం జరిగింది తెలిపారు. అవార్డు ప్రకటించిన బహుజన సాహితీ అకడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణకి బుర్ర రమేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కరోల్ బాగ్ ఎమ్మెల్యే విశేష్ రవిజీ, ఢిల్ల ఎమ్మెల్యే ఇతరులు, జాతీయ సెక్రటరీ డా.యు సుబ్రహ్మణ్యం, ఇంచార్జ్ బత్తుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా అధికారుల సంఘం అధ్యక్షునిగా వెంకటేశ్వరరావు

*భూపాలపల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియాకి సిఎంఓఐ అధ్యక్షుల ఎంపిక కార్యక్రమాన్ని



ఆదివారం భూపాలపల్లి ఇల్లందు క్లబ్‌లో ఏరియా జనరల్ మేనేజర్ బల్లారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. భూపాలపల్లి ఏరియా అధికారుల సంఘానికి అధ్యక్షునిగా ఎన్ వెంకటేశ్వర రావు, డివైజియం. ఈశ్రీధర్ వైస్ ప్రెసిడెంట్‌గా. ప్రధాన కార్యదర్శిగా ఎండి జాకీ హూస్సేన్, హరి ప్రసాద్, శైలేంద్ర కుమార్, సాయి కృష్ణ తదితరులును ఎన్నుకున్నట్లు ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు.

## ఎస్టీ బాయ్స్ కళశాల హస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

### -ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోతుకు ప్రవీణ్

*భూపాలపల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త*

ఎస్టీ బాయ్స్ కళశాల హస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోతుకు ప్రవీణ్ తెలిపారు. ఈమేరకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వరకు పాదయాత్రను జయ్యపదం చేయాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..భూపాలపల్లి పట్టణంలోపి ఎస్టీ బాయ్స్ కళశాల హస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నేడు సమస్యల సాధన కోసం ఎమ్మెలేన క్యాంపు కార్యాలయం వరకు పాదయాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు నేరేళ్ల జోసెఫ్, మెట్టు అనిల్, కిరణ్, పోతుల పవన్, పంగ మహేందర్, శ్రీకాంత్, సురేష్, హస్టల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ముదిరాజ్ మహాసభ దినోత్సవం విజయవంతం చేయాలి

## మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కీసర సంపత్

*శంకరపట్నం, ప్రభాత వార్త:*

తెలంగాణ ముదిరాజ్ మహాసభను జయపద్రం చేయాలని ఆదివారం మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కీసర సంపత్ పిలుపునిచ్చారు. కూరగాయల మార్కెట్ ఆవరణలో సంఘం నాయకులతో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు డా. బండా ప్రకాశం ముదిరాజ్ ఆదేశాల మేరకు నవంబర్ 21న ప్రపంచ మృత్స్యకారుల దినోత్సవం తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం ఒకే రోజు రావడం, ఆరోజును ముదిరాజ్ ముద్దుబిడ్డలు అందరూ కూడా ప్రతి గ్రామంలో ముదిరాజ్ జెండాను ఆవిష్కరించాలని, నిరుపేదలైన మత్స్యకారులకు ప్రభుత్వం వివిధ పథకాల రూపంలో మత్స్యకారుల కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించే జెండా కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కీసర సంపత్, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూమా సంపత్ ముదిరాజ్, మండల గౌరవ అధ్యక్షులు పోలవేన బిక్షపతి ముదిరాజ్, మండల యువత అధ్యక్షులు గుళ్ళ రాజు ముదిరాజ్, జిల్లా ముదిరాజ్ జిల్లా యువత విభాగం సెక్రటరీ నూనె సతీష్, యువత పిఆర్ఓ రెడ్డి, సురేష్ ముదిరాజ్, మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు రవి ముదిరాజ్, మెరిగా ప్రభాకర్ ముదిరాజ్, గుళ్ళ పాపన్న ముదిరాజ్, నేదురు సదయ్య ముదిరాజ్, భూమా రవీందర్ ముదిరాజ్, పోలు రమేష్, రణవేణి ఒదేలు, పిట్టల కొమురయ్య, పూదరి రవి, పూదరి సదయ్య, రాణవేణి రమేష్, పాలెపు తిరుపతి, బండారి కుమార్, బొజ్జ రాజయ్య, భూమా తిరుపతి, కొలిపాక మొగిళి, చుంచు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో బీసీలకు నష్టం

### -- సర్వాయి పాపన్న మోకుదెబ్బ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జక్కయ్య వీరస్వామి గౌడ్

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

సుప్రీం కోర్టు అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీర్పు ఇవ్వటం ఖండిస్తున్నామని దీనివల్ల విద్య, ఉద్యోగ రంగాల్లో బిసిలకే ఎక్కువ నష్టం జరుగుతుందని సర్వాయి పాపన్న మోకుదెబ్బ ( గౌడ సంఘం) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జక్కయ్య వీరస్వామి గౌడ్ సుప్రీం కోర్టు తీర్పు పై మండిపడ్డారు. 50 శాతం రిజర్వేషన్లు దాటకూడదని గతంలో చెప్పిన సుప్రీం కోర్టు ఎలా తీర్పు ఇచ్చిందని ప్రశ్నించారు. దేశం మొత్తం కలిపితే అగ్రవర్ణాలు 10 శాతం కూడా లేరని అందులో పేదవాళ్ళు 2 శాతం కూడా దాటరని అలాంటి వాళ్ళకు 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వటం విడ్డూరంగా ఉందన్నారు. దేశంలో మొత్తంలో బిసిలు 60 శాతం ఉంటే 27 శాతం రిజర్వేషన్ ఉందని దీన్ని బట్టి చట్టాలు శాసనాలు అధికారంలో ఉన్నవాళ్లకు చుట్టాలు అయ్యాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని బిజెపి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రయోజనాలను కాపాడల్సింది పోయి కొన్ని వర్గాల చేతుల్లో కీలు బొమ్మగా మారి పరిపాలన కొనసాగిస్తోందని మండిపడ్డారు. ఇప్పటికైనా బిసిలు మేల్కొనకపోతే భావితరాల భవిష్యత్ అంధకారంలోకి నెట్టబడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బిసి కుల సంఘాలు ఒక్కటై ఈ రిజర్వేషన్లు అడ్డుకోవాలని వివిధ అగ్రవర్ణ పార్టీల్లో ఊడిగం చేస్తున్న బిసి నాయకులు ఇప్పటికైనా కళ్ళు తెరిచి పార్టీలకు అతీతంగా జనాభా దామషా ప్రకారం రిజర్వేషన్స్ ఇచ్చే వరకు ఉద్యమించాలని



రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్న పాలకులు అన్ని వర్గాల ప్రజలు ఓట్లు వేస్తేనే అధికారంలోకి వచ్చారనే విషయం మర్చిపోయి కొన్ని వర్గాలకే ప్రయోజనం చేకూర్చే విధంగా పాలన కొనసాగుతుందని అన్నారు. ఇప్పటికైనా కులాలుగా కుల వృత్తులుగా విడిపోయిన బహుజనులు ఒక్కటై సంఘటితం కావాల్సిన అవసరం ఉందని ఉద్యోగలు, మేధావులు, కుల సంఘాల నాయకులు అంబేద్కర్ వాదులు, అణగారిన వర్గాల రాజకీయ నాయకులు ఏకతాటిపైకి వచ్చి గ్రామీణ స్థాయి బహుజనులకు ప్రజలకు జరిగే అన్యాయం పై అవగాహన కల్పించి ఏకతాటిపైకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు.

## డబుల్ బెడ్ రూం ఇండ్లు పంచకపోతే పేద ప్రజలతో కలిసి ఆక్రమిస్తాం

### -- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

పేద ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించకపోతే పేద ప్రజలతో కలిసి ఆక్రమిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి అన్నారు. ఆదివారం సిపిఎం పార్టీ జమ్మికుంట జోన్ కమిటి ఆధ్వర్యంలో జమ్మికుంటలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని, 2017 సంవత్సరంలో 30 కోట్ల నిధులతో శంఖుస్థాపన చేసి నేటికి కొన్ని ఇండ్లను నిర్మించి మరి కొన్నింటిని పునాదులకే పరిమితం చేసిందని, కొన్ని ఇండ్లు పూర్తయినప్పటికి వాటిని అర్హులైన పేదలకు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. కొన్ని ఇండ్లు సగం వరకు పూర్తియినాయని వెంటనే వీటికి నిధులు కేటాయించి నిర్మాణం పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. నిర్మాణం పూర్తయిన ఇండ్లను అర్హులకు కేటాయించకపోవడంతో ఇండ్లలో అసాంఘిక కార్యక్రమాలకు, మందుబాబులకు అడ్డాలుగా మారియని పశువుల కొట్టాలిగా తయారవుతున్నాయని, వీటిలో గొర్రెల మందలను ఉంచుతున్నారని వెంటనే అధికారులు స్పందించి వీటిని అరికట్టాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అర్హులైన ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇండ్లు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జోన్ కార్యదర్శి శీలం అశోక్, పట్టణ కార్యదర్శి కొప్పుల శంకర్, నాయకులు బాసిర సంపత్ రావు, చిల్పూరి రాములు, కన్నం సదానందం, పుల్లూరి రామస్వామి, రావుల ఓదెలు, జక్కుల రమేష్, సిరికొండ మదనయ్య పాల్గొన్నారు.



## తాడికల్ లో 15 సంవత్సరాల తరువాత విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*శంకరపట్నం, ప్రభాత వార్త:*

తాడికల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 2006 - 2007 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 15 సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా ఆదివారం ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా తాడికల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి మాట్లాడుతూ... విద్యార్థుల అభివృద్ధి మా అభివృద్ధి అని చదువుతో పాటు విద్యార్థులకు క్రమశిక్షణ అవసరమన్నారు. అనంతరం విద్యార్థులు పూలమాలలతో, శాలువాలతో ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో 2006 - 2007 సంవత్సరంలో బోధించిన అధ్యాపకులు సదానందం, శంకరయ్య, భాస్కర్, రాం ప్రసాద్, పుల్లారెడ్డి, అశోక్, ప్రవీణ్ లు పాల్గొని అప్పటి తీపి జ్ఞాపకాలను పూర్వవిద్యార్థులతో కలిసి పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎండి. అజీముద్ధిన్, రౌతు అనిల్, ఎండి. అబీబ్, కూరపాటి మారుతి, అనగోని బాలాజీ, బిత్తిని అనిల్, జక్కి అనిల్, జక్కి అశోక్, సముద్రాల సతీష్, ఇజ్జగిరి రమేష్, ఏనుగుల రాజ్ కుమార్, మర్రి రాజు, గడ్డి రమేష్, ఆడెపు రాజ్ కుమార్, దుబ్బాక మహేష్, సతీష్, మానస, రేష్మ, కృష్ణవేణి, మనీషా, రూమా భాగ్యలక్ష్మి, లావణ్య తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## విశ్వబ్రహ్మణులు కలిసికట్టుగా ఉండాలి

**-విశ్వబ్రహ్మణ అర్చక పురోహిత సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామడుగు నరసింహచార్యులు**

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 13, ప్రభాతవార్త:*

విశ్వబ్రహ్మణులు అనేక కష్టాలు పడుతూ దేవుళ్లకు సేవలు చేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారని ఇలాంటి సమయంలో మనమందరం కలిసికట్టుగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని విశ్వబ్రహ్మణ అర్చక పురోహిత సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామడుగు నరసింహచార్యులు అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని మహాగాయత్రి దేవాలయం గుట్టపై విశ్వబ్రహ్మణ అర్చక పురోహిత సంఘం ఆధ్వర్యంలో ఇటికెల విశ్వప్రకాష్‌చార్యులు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వబ్రహ్మణులు దేవాలయాల నిర్మాణం చేసి దేవుళ్లకు రూపం చూపిస్తున్న వ్యక్తులని కార్తీకమాసంతో విశ్వబ్రహ్మణులకు విడదీయరాని సంబంధం ఉందని అందుకే అందరం కలిసి ఉంటే సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండోజు నాగార్జునచారి, ప్రధానకార్యదర్శి రాచకొండ వేణుకుమార్, కారంపూడి కృష్ణమూర్తి, గాయత్రి దేవాలయం నిర్మాణ కర్త వంకోజు జలేంద్రాచారి, ఎర్రోజు లక్ష్మణాచారి, బోల్లోజు రత్నామాచారి, బండోజు ఉపేంద్రాచారి, జిల్లా అధ్యక్షులు చిట్టోజు రవీంద్రచారి, సోమ నర్సయ్య, సంతోష్, నాగేంద్రాచారి, బ్రహ్మచారిలు, కొండగూడురు వీరబ్ర హ్మచార్యులు తదితరులున్నారు.




## సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక శివసత్తులు

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 13, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలు శివసత్తులని బహుజన పూజారుల శివసత్తుల సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు బాబురావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటేశ్వరి అన్నారు. ఆదివారం మండలంలోని సంద్రాళ్లగూడెం గ్రామంలోని సర్పంచ్ జక్క లక్ష్మిలక్ష్మయ్య దంపతులను సంఘం ఆధ్వర్యంలో శివసత్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంప్రదాయాలు అంటేనే శివసత్తులు అటువంటి శివసత్తుల ఆశీస్సులు ఉంటే ముక్కోటి దేవతలతో భూలోకంలో ఉన్న అన్ని దేవతల ఆశీస్సులతో సమానమౌతుందని కార్తీకమాసంలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టం ఎంతో మంచి దినమన్నారు. రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలైన శివసత్తులను గుర్తించి వారికి జీవన భృతి ఇవ్వాలని ఆరోగ్యకార్డులు అమలుచేయాలని, శివసత్తుల బందు పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాంబాయి, లాలమ్మ, రోజా, సుజాత, ప్రసాద్, వెంకటమ్మ, రాములమ్మ, కృష్ణవేణి, పార్వతి, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**-అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సమ్మక్క**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్ 13, ప్రభాతవార్త:*

తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల్లో అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని అలాగే రాష్ట్రంలో కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సమ్మక్క అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాల ఆవరణంలో బెస్త సంపూర్ణ, విజయలక్ష్మి అధ్యక్షతన అంగన్‌వాడీ జిల్లా 3వ మహసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలకు సేవలందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని ప్రమాదభీమా సౌకర్యం కల్పించాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పదవివిరమణ పొందిన అంగన్‌వాడీలకు ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆకుల రాజు, జిల్లా అధ్యక్షులు కుంట ఉపేందర్, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ చింత మౌనిక, కుమ్మరికుంట్ల నాగన్న, వాసం దుర్గారావు, అంగన్‌వాడీలు స్నేహబింధు, ఇందిరా, కమలా, సరస్వతి, విజయలక్ష్మి, శ్రీలక్ష్మి, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన జిల్లా కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బెస్త సంపూర్ణ, కార్యదర్శిగా గుగులోతు సరోజనీలను ఎన్నుకున్నారు.



## ఎస్సీ వర్గీకరణపై కేంద్రప్రభుత్వం మౌనం వీడాలి

**-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుప్పెల్లి అనిల్**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్ 13, ప్రభాతవార్త:*

ఎస్సీల రిజర్వేషన్ల చట్టబద్దత కల్పించడంపై కేంద్రప్రభుత్వం మొండివైఖరి వీడాలని ఈ శీతాకాల పార్లమెంటు సమావేశంలోనే వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుప్పెల్లి అనిల్ అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని ఓసీ క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ సంస్థాగతంగా నూతన కమిటీలను ఎన్నుకోవడం కోసం ప్రతి గ్రామంలో ప్రజలను ఉత్సాహంగా పాల్గొని జాతి సమైక్యతను చాటి చెప్పాలన్నారు. మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో జరుగుతున్న దండోరా ఉద్యమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు, సబ్బండ వర్గాల కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ప్రతి మండలంలో ప్రతిగ్రామంలో మేధావులు, విద్యార్థులు, అధిక సంఖ్యలో హజరై ఉద్యమంలో కీలక పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ చాగంటి రమేష్, కందిపాటి బిక్షపతి, కొమిరె రమేష్, తుడుం లక్ష్మయ్య, పులి సతీష్, సురుగు అయిలయ్య, సంగెపెంగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ మాలజర్నలిస్టు యూనియన్ జిల్లా కార్యదర్శిగా కారం జీవన్

*మహబూబాబాద్ అగ్రికల్చర్, నవంబర్ 13, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో మాలల జర్నలిస్టులకు ప్రత్యేక అవకాశాలు కల్పించాలని మాలల జర్నలిస్టుల జిల్లా అధ్యక్షుడు చంద శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కురవి మండలకేంద్రంలో మాల జర్నలిస్టుల యూనియన్ కమిటి సమావేశం నిర్వంచగా జిల్లా కార్యదర్శిగా కారం జీవన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జీవన్ మాట్లా డుతూ మాలాలజర్నలిస్టుల ఐక్యత కోసం పాటు పడుతానని జర్నలిస్టులకు వచ్చిన సమస్య పరి ష్కారం కోసం తోడ్పాదుతానన్నారు. తన ఎన్నికకు సహకరించిన మిత్రులకు, శ్రేయోభి లాషులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బేతమల్ల సహదేవ్, ఉపాధ్యక్షులు బండా రాజ్‌కుమార్, గౌరవ సలహాదారులు బొడ్డు అశోక్, బి. అశోక్, సిలువేరు ఉపేందర్, కొప్పుల శ్రీనివాస్, సత్యనారాయణ, రోశయ్య, దాసు, దార్ల భాస్కర్, అనిల్ పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## చిరస్మరణీయుడు వేజళ్ళ సైదులురావు

*గార్ల, నవంబర్13 ప్రభాతవార్త:*

ప్రజాసమస్యల పరిష్కారం పట్ల నిత్యం ప్రజల మద్యన తిరుగుతు సమస్యల పరిష్కారం దిశగా పోరాటాల సాగించిన వేజళ్ళ సైదులు రావు



చిరస్మరణీయుడని సిపిఎం జిల్లా నాయకులు మండారాజన్న, కందునూరి శ్రీనివాస్ అన్నారు. 21వ వర్ధంతిని పురష్కరించుకొని ఆదివారం మండల పరిధిలోని సత్యనారాయణపురం క్రాస్ రోడ్ వద్ద నాయకులతో కలిసి ఆయన విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు ఆనాడు బయ్యారం, గార్ల మండలాలలో పార్టి కార్యకర్తలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తు ప్రోత్సహిస్తు పార్టి అభివృద్ధికి పాటుపడే విధంగా కృషి చేయడమే కాక పరిసరాల ప్రాంతాలలోని రైతుల, కూలీలు, కార్మికుల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారన్నారు. భూస్వాములకు వ్యతిరేకంగా వ్యవసాయ కూలీల తరుపున నిలబడి పోరాటాలు చేసి అట్టడుగు వర్గాల ప్రజలకు అండగా నిలిచారన్నారు. ఎర్రజెండా సిద్దాంతాలను నమ్ముకొని కార్మికవర్గాల కోసం తుదిశ్వాస వరకు పోరాటాలు సాగించారన్నారు. ఆయన ఆశయాల ఆదర్శంగా తీసుకొని వాటి సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి మేదరమెట్ల గిరిప్రసాద్, కందునూరి కవిత, భూక్యహరినాయక్, ఉపసర్పంచ్‌లు భాగం లోకేశ్వరరావు, శ్రీలత, నాయకులు కందునూరి ఈశ్వరలింగం, సిహెచ్ మౌనిక, వీరస్వామి, సత్యం, లక్ష్మణ్, ఇస్తారి, చంటి, శ్రీను, సైదులరావు సహచరులు వెంకటేశ్వర్లు, వై.ప్రసాద్, రాధాకృష్ణ, వెంకటేశ్వర్లు, బయ్యారం మండల నాయకులు యాదగిరి, చంటి, మోహన్, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

## అనాధవృద్దుడిని అక్కున చేర్చుకున్న అన్నం

*గార్ల, నవంబర్13 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాలలో తిరుగుతున్న అనాధ వృద్దుడిని అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ అన్నం శ్రీనివాసరావు అక్కున చేర్చుకొని ఆశ్రయం కల్పించారు. సమాచారం మేరకు ఆదివారం మండల కేంద్రానికి చేరుకొని అనాధ వృద్దుడితో ఎస్సై బాణోత్ వెంకన్న కలుసుకొని సమాచారం ఇవ్వగా అనాధవృద్దుడికి ఆర్థిక సహాయం అందించారు. అనాధలు, మానసిక, వృద్దులను, వికలాంగులకు ఆశ్రయం కల్పించి దగ్గరుండి చేస్తున్న సేవలు వెలకట్టలేనివని ఎస్సై అన్నారు. మానవసేవయే మాధవసేవగా నమ్ముకొని సేవలందిస్తు అభాగ్యుల అండగా నిలిచి మానసికదైర్యం అందిస్తున్న మహనీయులని అభినందించారు. ఏసుమల్ల రాజశేఖర్, రమేష్, తదితరులు వారివెంట ఉన్నారు.



# కుమ్రం భీం జిల్లా విద్యార్థులకు అరుదైన అవకాశం

**పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో పాల్గొనేందుకు అవకాశం**

**... కాగజ్‌నగర్ జవహర్ నవోదయ విద్యాలయం నుండి ముగ్గురు విద్యార్థుల ఎంపిక**

**... ఈనెల 14, 19వ తేదీల్లో జాతీయ నాయకుల జయంతి కార్యక్రమంలో పాల్గొననున్న విద్యార్థులు**

*కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :*

పార్లమెంట్ సెంట్రల్‌హాల్‌లో జాతీయ నాయకుల జయంతి కార్యక్రమంలో పాల్గొనేందుకు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ జవహర్ నవోదయ విద్యార్థులకు అరుదైన అవకాశం లభించినట్లు విద్యాలయ ప్రిన్సిపల్ చక్రపాణి తెలిపారు. జవహర్ నవోదయ విద్యాయంలో చదువుతున్న టి.కళ్యాణ్ శ్రీవాత్సవ (8వ తరగతి), రిషి ఆరాధ్యా (8వ తరగతి),ఎన్.అక్షయ దీపక్ (పదో తరగతి) విద్యార్థులు ఎంపిక కాగా వీరు ఈనెల 14న జరిగే జవహర్‌లాల్ నెహ్రూ జయంతి, 19వ తేదీన జరిగే ఇందిరాగాంధీ జయంతికి పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో జరిగే కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. దేశ విద్యార్థులు యువతలో జాతీయ భావం పెంపొందించడానికి, దేశ స్వాతంత్ర్యానికి,ఔన్నత్యాన్ని పెం పొందించడానికి కృషి చేసినటువంటి జాతీయ నాయకుల గురించి అవగాహన పెంపొందించడానికి కేంద్ర విద్యాశాఖ యువజన క్రడల మంత్రి త్వశాఖ, పార్లమెంటరీ సెక్రటేరియట్ సెంట్రల్ హాల్‌లో జరిగే జాతీయ నాయకుల జయంతి ఉత్సవాలకు పాఠశాలల్లో, కళాశాలల్లో చదివే విద్యార్థులను ఆహ్వానించే నూతన ప్రక్రియను ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా గత అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి నుండి ప్రారంభించింది. దీనిలో భాగంగా ఈనెల 14న జరిగే జవహర్‌లాల్ నెహ్రూ జయంతి, 19వ తేదీన జరిగే ఇందిరాగాంధీ జయంతికి దేశ వ్యాప్తంగా 25 మంది విద్యార్థులను ఆహ్వానించిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆయా పాఠశాలలకు చెందిన నలుగురు విద్యార్థులకు అవకాశం దక్కగా ఇందులో కాగజ్‌నగర్ జవహర్ నవోదయ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు. వీరు పార్లమెంట్ సమావేశ మందిరాన్ని ప్రధానమంత్రి గ్రంథాలయాన్ని, మ్యూజియంను, యుద్ధ వీరుల స్మారక స్థలాన్ని సందర్శించే ఏర్పాటు కేంద్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. వీరి ప్రయాణానికి, వసతికి కావలసిన ఏర్పాట్లు ఇప్పటికే ప్రభుత్వం చేసిందన్నారు. మొత్తం దక్షిణ భారతదేశంలో నవోదయలో ఈ రెండు కార్యక్రమాలకు ఏడుగురు విద్యార్థులు ఎంపిక కాగా కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ జవహర్ నవోదయ విద్యాలయానికి చెందిన విద్యార్థులకు విద్యా విషయంలో, శాస్త్ర సాంకేతిక విభాగాల్లో నూతన ఆవిష్కరణల విషయంలో దేశంలోనే మెరుగైన ప్రదర్శనకు దక్కిన గౌరవానికి దక్షిణ భారతదేశ నవోదయ విద్యాలయ సమితి ఉపసంచాలకులు టీ.గోపాలకృష్ణ ప్రిన్సిపాళ్లు, సిబ్బంది, విద్యార్థులను అభినందించినట్లు తెలిపారు.









## కాగజ్‌నగర్‌లో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ 3వ మహాసభలు

*కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త :*

తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటియూ అనుబంధం) 3వ మహాసభలు ఆదివారం శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా ముంజం ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కార్మికులకు ఇస్తున్న వేతనం నెలకు రూ. 21వేలు అమలు చేయాలని అన్నారు. అదే విధంగా కార్మికులకు దళిత బంధు స్కిమ్ వర్తింప చేయాలని, మున్సిపల్ కార్మికులు చాలీ చాలని వేతనాలతో పనిచేస్తున్నారని, ఇండ్లు కూడా సరిగా లేవని ముఖ్యమంత్రి చొరవ తీసుకొని మున్సిపల్ కార్మికులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని 10 సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్న 2012 నుండి 2014 వరకు కార్మికుల వేతనాల్లో కటింగ్ చేసిన ఈపీఎఫ్ రూపాయలను నేటి వరకు కూడా కార్మికుల వ్యక్తిగత అకౌంట్‌లలో జమ చేయకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తూ కార్మికులకు అన్యాయం చేయడం తగదని అన్నారు. అలాగే ప్రభుత్వం ఏ ఒక్క కార్మికునికి కేటగిరిల వారిగా గుర్తింపు కార్డులు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మహాసభలకు నూతన ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్రఫ్, కమిటి సభ్యులు ఈ శంకర్, జి.సంజీవ్, ఇ.శంకరమ్మ, కె. మల్లేష్, పి. రమేష్, కె.అశోక్, చిప్పకుర్తి సమీ, సదాశివ్, ఎస్.చిన్నయ్య, బాపు, ఇ.సత్తయ్య, శంకర్, బాయమ్మ, తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.



## మైనార్టీ గురుకులం ఆకస్మిక తనిఖీ

*కాగజ్‌నగర్,ప్రభాతవార్త :*

కాగజ్‌నగర్ మండలం బలగలలోని బాయ్స్ (1) మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలలో జిల్లా ఆర్ఎల్‌సీ శ్రీధర్, జిల్లా మైనార్టీ వెల్ఫర్ ఆఫీసర్ షేక్ మహమూద్ రబ్బాని ఆదివారం పాఠశాలలో గల వసతి గృహంలో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచీనీరు, విద్యుత్, రోడ్ల సమస్య, విద్యార్థులకు అందిస్తున్న భోజనాలతో పాటు స్టోర్ రూమ్‌లోని వస్తువులను తనిఖీ చేసినట్లు వారు తెలిపారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. అదే విధంగా విద్యార్థులకు అందిస్తున్న విద్య, భోజన వసతి సౌకర్యాలు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను, స్టోర్‌రూమ్, వంటదగి హాస్టల్ గదులను పరిశీలించారు. విద్యాబోధన, వసతుల కల్పన, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉండటం పరిశీలించి సంతృప్తి వ్యక్తిం చేశారు. ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గన్నారం బాయ్స్ 2 ప్రిన్సిపల్ జబ్బర్, బాయ్స్ 1 ఇంచార్జి ప్రిన్సిపల్ ఇర్షాదుల్లా ఖాన్, ఇంచార్జి వార్డెన్ రవిచంద్ర, ఉపాధ్యాయులు జావీద్ ఖాన్, పిటి చిరంజీవి, పాల్గొన్నారు.



## ఈస్‌గాం శివమల్లన్న ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

*కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :*

కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శివమల్లన్న ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. కార్తీకమాస ప్రత్యేక పూజల్లో భాగంగా ఆదివారం వేద పండితులు నరహరి శర్మ, ఆలయ అర్చకులు సంతోష్ శర్మ ఆధ్వర్యంలో బ్రాహ్మణ మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి సంధ్యారాణి సుగుణాకర్ రావు, రాష్ట్ర మహిళా గౌడ సంఘ మహిళ ప్రధాన కార్యదర్శి అరుణ మనోమర్‌గౌడ్‌తో పాటు 13 జంటలు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు చేయడం జరిగింది. ఈ వ్రతంలో కూర్చున్న జంటలకు వెండి సత్యనారాయణ స్వామి ప్రతిమలు ఆలయ చైర్మన్ రాజేశ్వర్‌రావు ఇవ్వడం జరిగింది. ఈ క్యాక్రమంలో ఆలయ ఈఓ వేణుగోపాల్ గుప్త, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# తొర్రూరు వార్త

## చింతగూడ కోయవాగు మున్నూరుకాపు సంఘం సమ్మేళనం

*కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :*

కాగజ్‌నగర్ మండలం చింతగూడ కోయవాగు మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కాపు సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు.



ఇటీవల నూతనంగా చింతగూడ కోయవాగు గ్రామ మున్నూరు కాపు సంఘం ఎన్నికైన సందర్భంగా సిర్పూర్(టి) మండలంలోని పెద్దబండ సమీపంలో గల భీమన్న గుడి వద్ద కాపు సంఘం సభ్యులు, కాపు సోదరులు అందరూ కలిసి కాపు సమ్మేళనం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గోవిందుల రాజన్న, ఉపాధ్యాక్షుడు ముదం మల్లేష్, కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి రాచకొండ జగ్గారావు, ప్రచార కార్యదర్శి సత్యం శెట్టి శ్రీను, మున్నూరు కాపు సోదరులు పాల్గొన్నారు.

## తిర్యాని జెడ్పి పాఠశాల పూర్వవిద్యార్థుల ఆత్మియ సమ్మేళనం

*తిర్యాని,ప్రభాతవార్త;*

తమ దగ్గర విద్యను అభ్యసించిన విద్యార్థులు సమాజంలో మంచి ప్రయోజకులై జీవితంలో ఉన్నత స్థాయిలో రాణించినప్పుడు గురువులకు కలిగే ఆనందం అనిర్వచనీయమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.ఆదివారం తిర్యాని మండల కేంద్రలోని స్థానిక జెడ్పి పాఠశాలలో 2001-2002 సంవత్సరంలో 10వ తరగతి విద్యను అభ్యసించిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మియ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.అప్పటి తమ ఉపాధ్యాయులను పూర్వవిద్యార్థులు గుస్సాడి నృత్యాలతో ఘనంగా స్వాగతం పలికి వారిని సన్మానించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయడు అనేవాడు నాలుగు గోడల మధ్య నల్లబల్లపై బలపంతో అరిగిపోతు విద్యార్థుల జీవితాల్లో వెలుగులను నింపేవాడని అయితే ఆసమయంలో తాము బోధించే విద్యను చక్కగా అందిపుచ్చుకుని సమాజంలో ఉత్తమంగా సంస్కారవంతమైన పౌరులుగా పేరు తెచ్చుకోవడమే విద్యార్థులు తమకు ఇచ్చే మంచి బహుమతి అన్నారు.తాము ఈ కార్యక్రమం ద్వారా గత రెండు దశాబ్ధలకాలం క్రిందటి ఈ జెడ్పి పాఠశాలతో పాటు విద్యార్థులతో తమకు ఉన్న అనుబంధాలను నెమరు వేసుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.గతంలో లాగా ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులతో కళకళలాడేలా కృషి చేయాలని వారు కోరారు.అప్పటి తమ ఉపాధ్యాయ బృందంతో పాటు పూర్వవిద్యార్థులను ఇలా ఒకే వేదికపై కలవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో తిర్యాని జెడ్పి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సెడ్మకి రాము,తెలుగు పండిత్ జె శ్రీనివాస్,పూర్వ విద్యార్థుల ,సుద్దాల మధూకర్, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో జోరుగా మందు విక్రయాలు

## ఊరూరావెలుస్తున్నదుకాణాలు
## మామూళ్ల మత్తులో అధికారులు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

మద్యం పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతోంది. ఊరురా బెల్టు షాపులు విచ్చల విడిగా వెలుస్తున్నాయి.దీంతో సామాన్యులు పొద్దంతా పని సంపాదించిన డబ్బును మద్యానికి వెచ్చిస్తూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. ఈ దందా తలమడుగు మండలంలో దర్జాగా సాగుతోంది. అదే విధంగా కల్తీమద్యం మహారాష్ట్ర నుంచి దేశీదారు రవాణా జరుగుతోంది. ఈ దందా అధికారుల కన్నుసైగలలోనే ఈ తంతు కొనసాగుతున్నా ఎక్సైజ్ అధికారులు, పోలీసులు అటు వైపు కన్నెత్తి చూడడం లేదు. అంతే కాకుండా ఎక్కడపడితే అక్కడ మద్యం విక్రయించరాదని ఆదేశాలున్నాయి.అయినా ఆ నిబంధనలు ఎవరు పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. దీంతో మద్యం అమ్మకాలు జోరుగు కొనసాగుతున్నాయి. గ్రామాల్లో బెల్టు షాపులు విచ్చల విడిగా వెలుస్తున్నాయి.తలమడుగు మండలానికి ఆనుకొని మహారాష్ట్ర రాష్ట్రం ఉండడంతో అక్కడి నుంచి సులువుగా తలమడుగు మండలంలోని పలు గ్రామాలకు చెందిన దేశీదారును కొంత మంది తీసుకొచ్చి ప్రజలకు అమ్ముతుంటే అధికారులు ఏం చేస్తున్నారో తెలియడం లేదు. మహారాష్ట్ర దేశీదారుకు ఒక రేటుతో వస్తే తీసుకొచ్చి దేశీదారు వ్యాపారులు రెట్టింపు రేటుకు అమ్మి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నారు. కొన్ని గ్రామాలకు అయితే మండల కేంద్రంలో ఉన్న పోలీసు స్టేషన్ ముందర నుంచి అంటే రాజమార్గం నుంచి వెళ్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు. మండలంలో రెండు వైన్స్‌లు ఉన్నాయి. మండల కేంద్రంలో ఒకటి, సుంకిడి గ్రామాల్లో గ్రామంలో ఒకటి ఉంది. కొన్ని గ్రామాలల్లో గ్రామాల అభివృద్ధి కోసమని ఊరు మీద పాటపడి బెల్ట్ షాపుల ఏర్పాట్లకు ఉతమిస్తున్నారు.దీంతో వీధుల్లో మద్యం దొరకడంతో యువకులు కూడా మద్యం బాటపట్టి వారి భవిష్యత్‌ను కోల్పోయే పరిస్థితి నెలకొన్నాయి.



**పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు**

బెల్టు షాపులను అరికట్టాల్సిన ఎక్సైజ్, పోలీసు శాఖ అధికారులు మాత్రం మామూళ్ల మత్తులో జోగుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామాల్లో ఎన్ని బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు అనే పూర్తి సమాచారం ఎక్సైజ్ అధికారుల వద్ద ఉన్నా ఇప్పటి వరకు ఏ బెల్టు షాపుపై దాడులు చేసిన దాఖలాలు లేవు. బెల్టు షాపుల నిర్వాహకుల దగ్గర మామూళ్ల తీసుకోవడంతోనే చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామాల్లో వెలుస్తున్న బెల్టు షాపులను, దేశీదారు నియంత్రించాలని పలువురు కోరుతున్నారు.

## పట్టుబడ్డ బియ్యాన్ని సీజ్ చేసిన అధికారులు

ముథోల్,ప్రభాతవార్త :

ముథోల్ మండలంలోని ఎడ్బిడ్ గ్రామంలో గల రైస్ మిల్లులో గత రెండు రోజుల క్రితం విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో భాగంగా బియ్యం నిల్వలను సైతం పరిశీలించారు. మొత్తం 125 క్వింటాళ్ల పీడీఎస్ రైస్‌ను తనిఖీల సందర్భంగా గుర్తించారు. ఆదివారం డీఎస్ఓ తనుజ రైస్ మిల్లు తనిఖీ చేశారు. పట్టుబడ్డ పీడీఎస్ బియ్యం ముథోల్ గోదాంకు తరలిస్తున్నట్లు వెల్లడించారు. భైంసా మండలంలోని వానల్పాడు గ్రామంలోని రైస్ మిల్ బియ్యం సరఫరా అయినట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. పై రెండు రైస్ మిల్లులకు ఖరీఫ్ సీజన్ లోని ధాన్యం సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. రైస్ మిల్లు యజమానులు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆమె వెంట డిటి రమేష్, తదితరులు ఉన్నారు.



## ఆర్టీసీ పథకాలపై కళాజాత ప్రదర్శన

చందుర్తి, ప్రభాతవార్త :

ఆర్టీసీ పథకాలపై చందుర్తి మండలం నర్సింగాపూర్, ఆశిరెడ్డిపల్లె, తిమ్మాపూర్, రామన్నపేట గ్రామాల్లో ఆదివారం వేములవాడ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ప్రజా రవాణా చైతన్యయాత్ర నిర్వహించారు. డిపో మేనేజర్ భీంరెడ్డి ఆధ్వర్యంలో ఈ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులతోనే ప్రయాణికులకు క్షేమ ప్రయాణం లభిస్తుందన్నారు. ఆర్టీసీ సంక్షేమ పథకాల గురించి వివరించారు. డిసెంబర్ నెలలో అధికంగా పెళ్లి ముహూర్తాలు ఉన్నందున చాలా తక్కువ ధరలతో ఎలాంటి డిపాజిట్ లేకుండా పెళ్ళిళ్లకు బస్సులు ఇవ్వడం జరుగుతుందన్నారు. వికలాంగులకు, డయాలసిస్ పేషెంట్లకు, హెచ్ఐవీ వ్యాధిగ్రస్తులకు పాస్‌లు జారీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్టీసీ కళాబృందం అసిస్టెంట్ మేనేజర్ వర్జిలాల్, పిఆర్వో శ్రీనివాస్ యాదవ్, గ్రామ సర్పంచ్‌లు ప్రజలు పాల్గొన్నారు.




## గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణం కోసం గల్ఫ్ కార్మికుల విరాళం రూ.2.21 లక్షలు

ధర్మపురి, ప్రభాతవార్త :

ధర్మపురి మండలం జైన గ్రామంలో గోదావరి నది ఒడ్డున నిర్మించతలపెట్టిన గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణం కోసం గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూ.2 లక్షల 21 వేయి 450లు విరాళం అందించారు. గల్ఫ్ సంఘం అధ్యక్షుడు చెన్నంగుల పోచయ్య ఆధ్వర్యంలో ఇజ్రాయిల్‌కు చెందిన 55 మంది గల్ఫ్ కార్మికులు ఇట్టి విరాళాన్ని అందించగా, గంగమ్మతల్లి ఆలయ నిర్మాణ కమిటీ బాధ్యులకు అందించారు. ఈ సందర్భంగా గల్ఫ్ గంగపుత్ర వ్యవస్థాపకులు సముద్రాల శ్రీనివాస్ మాట్లాడుతూ గుడి నిర్మాణం కోసం దాతలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు మల్లయ్య, ఉపాధ్యక్షులు శంకర్, ప్రధాన కార్యదర్శి దుబ్బయ్య, సభ్యులు రమేష్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.






## రైస్ మిల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే

ముథోల్,ప్రభాతవార్త :

ముథోల్ మండలంలోని ఎడ్బిడ్ గ్రామంలో ఆదివారం అంజనీపుత్ర రైస్



మిల్లును ముథోల్ ఎమ్మెల్యే జి. విఠల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతుల సౌకర్యార్థం రైస్ మిల్లును ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ముథోల్ ఎంపీపీ అయేషా అఫ్రోజ్ ఖాన్, వైస్ ఎంపిపి లావణ్య రవీందర్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి లక్ష్మీ, నర్సాగౌడ్, ఇచ్చోడ జడ్పిటిసి అనిల్ జాదవ్, బాసర జడ్పిటిసి వసంత రమేష్, రైస్ మిల్లు యజమాని నరేందర్ రాథోడ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, నాయకులు, రైతులు, పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సాధించిన విద్యార్థికి సన్మానం

ముథోల్,ప్రభాతవార్త :

భైంసా పట్టణంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన తరుణ్ అగ్రే జాతీయ



స్థాయిలో నిర్వహించిన నీట్ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకుతో ఈఎస్ఐ మెడికల్ కాలేజ్‌లో ఎంబీబీఎస్ సీటు సాధించారు. ఆదివారం రోజున మాజీ కౌన్సిలర్ గంగాధర్ దగడే, ప్రముఖ కాంట్రాక్టర్ ఆనంద్‌రావు షహనే ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థికి సన్మానించి అభినందించారు. విద్యార్థులు కష్టపడి లక్ష్యాన్ని చేరుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఘనశ్యామ్ అగ్రే, తదితరులు పాల్గొన్నారు.

## బాసర ఆలయంలో భక్తుల రద్దీ

బాసర,ప్రభాతవార్త :

బాసర శ్రీ జ్ఞానసరస్వతి దేవి దివ్య దర్శనానికి భక్తులు క్యూలైన్‌లో బారులు తీరారు. కార్తీక పౌర్ణమి మాసము, రెండవ శనివారం, ఆదివారం కారణంగా తెలంగాణ, మహారాష్ట్ర నుండి అధిక సంఖ్యలో భక్తులు దర్శనం కొరకు కొన్ని గంటలు వేచి ఉన్నారు. అటు వీఐపీ దర్శనములు, అక్షరాభ్యాసములు జరుగుటకు భక్తులు వేచి ఉన్నారు.



# జిల్లాకు మెడికల్ కాలేజీ వరం

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్

గిరిజనులు అత్యదికంగా నివసించే ఈ ప్రాంతంలో మెడికల్ కళాశాల నిర్మించడం ఒక వరమని నిరుపేదలకు ఎంతో ఉపయోగ కరమని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మంచినీటి సరఫరా శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. అదివారం మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో పర్యటించి 560 కోట్లతో నిర్మిస్తున్న వైద్యకళాశాల పనులను అలాగే 62కోట్ల 20లక్షలతో నిర్మిస్తున్న సమీకృత జిల్లా అదికారుల భవన సము దాయాన్ని రాష్ట్ర గిరిజన సంక్షేమం మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌తో కలిసి మంత్రి పర్యటించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో అంతర్భాంగా ఉన్న మహబూబాబాద్ జిల్లాగా ఏర్పడటంతో అబివృద్ధి వేగంగా పెరిగిదన్నారు. మెడికల్ కళాశాల కలెక్టర్ కార్యాలయం గ్రంథాలయ భవనం వంటి అభివృద్ధివేగవంతగా జరిగిందన్నారు. గిరిజన మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ ఎంతో కాలంగా పోడు వ్యవసాయం చేసుకుంటూ కాలం వెళ్లదీస్తున్న గిరిజనరైతులకు అటవి హక్కుల పట్టాలు అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఅర్ స్వయంగా జిల్లాకు వచ్చి అందజేయ నున్నారని తెలిపారు. ఇకపై తమ భూములకు శాశ్వతి యజమానులుగా మారనున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిచైర్మన్ అంగోత్ బిందు, యంపి కవిత, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యే శంకర్‌నాయక్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, రోడ్లుభవనాలు సూపర్‌డెంట్ ఇంజినీర్ నాగేందర్‌రావు, ఈఈ తానేశ్వర్, డిఇరాజేందర్, ఎలక్ట్రిసిటి ఎస్సీ నరేష్ తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ నేతల రహస్య సమావేశం ఎందుకోసమో ?

## నియోజకవర్గ నాయకులు కొత్త నాయకత్వం కోరుకుంటున్నారా...!

## జిల్లా స్థాయి కాంగ్రెస్ నేత తోటలో జరిగిన మంతనాలేమిటో

## ఈ రహస్య సమావేశం జిల్లా నాయకత్వం మార్పు కోసమేనా

మహబూబాబాద్, ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లాతో పాటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట లాంటిది. ఇలాంటి పరిస్థితుల్లో కొంతమంది నాయకులు గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల సమయంలో ఇతర పార్టీలకు కోవర్టులుగా పనిచేయడం వల్ల మహబూబాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఓటమి చెందిందని సొంత పార్టీలోనే నాయకులు, కార్యకర్తలు చర్చించుకున్నారు. అయితే రాష్ట్రంలో అధికార పార్టీ అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఏనాడు కూడా వ్యతిరేక విధానాలపై కొంతమంది పార్టీ పదవిలో ఉన్న నేతలు ప్రశ్నించిన దాఖలు లేవని బాహాటంగానే నాయకులు అంటున్నారు. అయితే గత కొన్ని నెలల క్రితం జరిగిన శాసనమండలి ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీలోనే కొంతమంది టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వద్ద డబ్బులు తీసుకొని పంచుకున్నారనే ప్రచారం జరగడమే కాకుండా కొంతమందికి ఆ డబ్బు ముట్టకపోవడంతో పార్టీలు మారిన సందర్భాలు ఉన్నాయని ప్రచారం ఉంది. ఇలాంటి సమయంలో గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయి వరకు అన్ని గ్రామ, మండలాల్లో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్నప్పటికి నాయకత్వ లోపం ఉండడం వల్లనే అనేక మంది పార్టీని వీడి ఇతర పార్టీలకు పోతున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు రాజకీయంగా అన్ని పదవులు అనుభవించి ఆర్థికంగా ఎదిగి పార్టీకి ద్రోహం చేశారనే విమర్శలు ఉన్నాయి. ఇలాంటి సమయంలో ఆదివారం మహబూబాబాద్ నియోజకవర్గంలోని కేసముద్రం, నెల్లికుదురు, గూడురు, మహబూబాబాద్ ప్రాంతాలకు చెందిన మండలస్థాయి ప్రజాప్రతినిధులతో పాటు, ప్రజాప్రతినిదులు ఓ జిల్లా నాయకుని మామిడి తోటలో రహస్య సమావేశం కావడం వెనుక జిల్లాస్థాయి పదవులను కొత్తతరానికి ఇవ్వాలనే కారణమా ? లేక పార్టీని నడిపించే కొత్త నాయకత్వానికి అప్పగించాలని కారణమేమిటో కాని కాంగ్రెస్ పార్టీలో నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు సంబంధించిన ముఖ్య నాయకులు రహస్య మంతానాలు జరపడం జిల్లా వ్యాప్తంగా చర్చ జరుగుతుంది. జిల్లాస్థాయిలో పదవుల మార్పు జరిగి పార్టీని నడిపించే యువనాయకత్వంతో పాటు నూతన నాయకత్వానికి బాద్యతలు అప్పగిస్తే ఈ ప్రాంతంలో కాంగ్రెస్‌పార్టీకి పూర్వవైభవం వస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# అసైన్డ్ భూములపై రియల్టర్ల కన్ను

## రాత్రికి రాత్రే మొరం పోసి చదును చేసి

## అమ్మకానికి రంగం సిద్ధం

ప్రభాతవార్తప్రతినిధి- వరంగల్:

నిరుపేద ప్రజల కోసం కేటాయించిన భూమిని కొంత మంది రియల్టర్లు పాగా వేసి లక్షలాది రూపాయలు దండుకునేందుకు రంగం సిద్ధం అవుతున్న సంఘటన మండలంలోని నెక్కొండ గ్రామ శివారులో ఆలస్యంగా వెలుగుచూస్తుంది. ఇందుకు సంబందించిన వివరాల్లోకి వెళితే గ్రామ శివారులోని నెక్కొండ మహబూబాబాద్ ప్రధాన రహదారి సర్వే నెంబర్ 215లో సుమారు 20 గుంటలకు పైగా అసైన్డ్ భూమి 2 కోట్ల విలువ చేస్తుందన్నారు.

### గతంలో పేదలకు కేటాయింపు....

కాగా ఇట్టి అసైన్డ్ భూములను ప్రభుత్వం అర్హులైన నిరుపేద దళితులకు కేటాయిస్తుంది. ప్రభుత్వ నిబంధనల మేరకు అట్టి భూములను వారికే తప్పా మరొకరికి క్రయ విక్రయాలు జరిపే వీలులేదు. ఇట్టి అసైన్డ్ భూమిని అప్పటి ప్రభుత్వం సుమారు 13 సంవత్సరాల క్రితం వంద మంది దళిత కుటుంబాలకు కేటాయించారు. అట్టి భూములపై వారికే సర్వ హక్కులు కలిగి ఉంటాయి.

### తక్కువ ధరలకు కొనుగోలు చేసి పాగా వేసేందుకు రంగం సిద్ధం...

కాగా కొంత మంది బడా రియల్ వ్యాపారులు ఇట్టి అసైన్డ్ భూమిపై కన్నేసారని పలువురు పేర్కొంటున్నారు. భూములు కలిగిన వారి వద్దకు వెళ్లి మాయమాటలు చెప్పి వాటిని విక్రయాలు చేశారన్నారు. ఎంతో విలువైన భూములను వ్యాపారులు తక్కువ ధరలకే కొనుగోలు చేశారన్నారు. తిరిగి సదరు వ్యక్తులు అట్టి భూమిని చదును చేసే పనుల్లో నిమగ్నమయ్యారు. గుట్టు చప్పుడుగా రాత్రికి రాత్రే మొరం పోస్తూ అట్టి భూములను ప్లాట్లకు సిద్ధం చేస్తున్నారన్నారు. ఏకంగా ఒక్కో ప్లాటుకు లక్షల రూపాయల్లో ఖరీదు చేసే కోట్ల రూపాయలు దండుకునేందుకు పక్కా ప్లాన్‌తో ముందుకు వెళుతున్నారన్నారు. ఈ తతంగం గత కొద్ది రోజుల నుండి గ్రామ సమీపంలో కొనసాగుతుందంటున్నారు.

### రెవిన్యూ అధికారుల సహకారంతోనే భూదందా...

కాగా అసైన్డ్ భూమి ప్లాట్ల వ్యవహారం సంబంధిత వ్యక్తులు రెవిన్యూ అధికారుల అండదండలతోనే చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. రైతుల మట్టి తరలిస్తే అనుమతి కావాలనే అధికారులు వ్యాపారులకు మాత్రం యదేచ్ఛగా అనుమతి ఇవ్వడం పలు అనుమానాలకు తావిస్తుంది. పెద్ద మొత్తంలో మట్టి తరలించి భూములను చదును చేస్తున్నా పట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉంటుందన్నారు. ఈ వ్యవహారమంతా అధికారులకు తెలిసినప్పటికి చర్యలు తీసుకోకపోవడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సి న అధికారులే ఇలా రియల్టర్లకు పరోక్షంగా సహకరించడం పట్ల పలువురు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి అసైన్డ్ భూముల అక్రమ భూ దందాపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

### తహసీల్దార్ వివరణ...

ఈ అక్రమ దాందా మా దృష్టికి రాలేదని సమచారాన్ని సేకరించి అసైన్డ్ భూములు కొనుగోలు చేసిన వ్యక్తులపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ డీఎస్ వెంకన్న తెలిపారు. భవిష్యత్‌లో కూడా అసైన్డ్ భూములను క్రయవిక్రయాలు చేసినట్లయితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని తహసీల్దార్ తెలిపారు.



# భక్తులకు మెరుగైన సౌకర్యాలను ఏర్పాటు చేయాలి : మంత్రి ఎర్రబెల్లి



పర్వతగిరి, నవంబర్ 13, ప్రభాతవార్త

మండలంలోని పర్వతాల శివుని దేవాలయ పునర్‌నిర్మాణం చేపడుతున్న క్రమంలో గ్రామీణ మంచినీటి, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ డిప్యూటి సీఎం కడియం శ్రీహరిలు ఆలయ పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయ పునర్‌నిర్మాణంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. డిసెంబర్ 19వ ఆలయ పునప్రారంభ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయంగా రహదారులు

## నెలరోజుల వ్యవధిలో పది ప్రమాదాలు



కేసముద్రం, ప్రభాతవార్త

మండల కేంద్రం నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు ఉపయోగిస్తున ్న రహదారులు గోతులమయమై ప్రమాదాలకు నిలయంగా మారాయి. శిథిలదశకు చేరి అధ్వాన్నంగా తయారైన రహదారులకు మరమ్మతులు చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలిగించే దిశగా చర్యలు చేపట్టేవారే కరవయ్యారు. మరోవైపు కొద్ది నెలల క్రితమే మరమ్మతులు చేపట్టిన రహదారులు మూన్నాళ్లకే యదాతథస్థితికి చేరిన పరిస్థితి అధికారుల పనితీరుకు నిదర్శనంగా నిలుసు ్తన్నాయి. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారులు అస ్తవ్యస్తంగా తయారైన పరిస్థితిలో ఈ మార్గాల్లో వెళ్లే వాహనాలు తరచు ప్రమాదాలకు గురవుతున్నాయి.



తమ గమ్యస్థానాలకు చేరకముందే వాటిపై ప్రయాణించే వారి ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోతున్నాయి. మండలంలోని రహదారులపై ఒక నెల వ్యవధిలోని పది ప్రమాదాల వరకు చోటు చేసుకోగా పలువురు మృత్యువాత పడ్డారు. మరికొంతమంది గాయాల పాలయ్యారు. ఇంత జరుగుతున్నా అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు రోడ్ల మరమ్మతుల విశయంలో పట్టింపులేని ధోరణిని ప్రదర్శిస్తున్న పరిస్థితి నెలకొని ఉంది. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్, తహసిల్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం వెళ్లే రహదారి పరిస్థితి మరీ అధ్వాన్నంగా తయారైంది. రోడ్డు దుస్థితిపై ఈ ప్రాంతవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా పట్టించుకునే వారు కరవయ్యారు. కొద్ది నెలల క్రిందటే ఈ రహదారికి మరమ్మతులు చేసినప్పటికీ మళ్లీ కొద్ది రోజులకే గోతులమయమైపోయింది. దీంతో పాటు కేసముద్రం నుండి అటు మహబూబాబాద్, ఇటు గూడూరుకు వెళ్లే రహదారులు కూడా భయంకరంగా తయారయ్యాయి. అడుగడుగున గోతులతో దర్శనమిస్తున్నాయి. ఏమాత్రం అశ్రద్ధగా ఉన్న వాహనాలు ప్రమాదానికి గురయ్యే పరిస్థితులున్నాయి. ప్రమాదాలకు గురై మృతి చెందిన వారు కొందరైతే తీవ్రంగా గాయపడి అంగవైకల్యానికి గురైనవారు కొందరున్నారు. గడచిన నెలరోజుల్లో చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదాల్లో నలుగురు మృతి చెందగా ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చే వాగ్దానాలు తప్ప ఆ తర్వాత ఇలాంటి సమస్యలను పట్టించుకోవడంలో ప్రజాప్రతినిధులు తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని మండల వాసులు ఆ గ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు రోడ్ల దుస్థితిపై ధృష్టి సారించి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని కోరుతున్నారు.